ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
శనివారం 18, మే 2024 16 పేజీలు



## ఖమ్మం కలెక్టర్‌కు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ప్రశంసలు

అమ్మ ఆదర్శ కమిటీలతో చేపట్టిన పనులు సకాలంలో పూర్తి చేయాలి

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి

2వ పేజీలో...



# అపరచాణక్యుడు పొంగులేటి శ్రీనన్న



## అప్రతిహాత విజయాల పరంపర ఆయన సొంతం

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త: ఒకే ఒక్క మాట చెపుతున్నా... ఒక్కరంటే ఒక్కరు కూడా బీఆర్ఎస్ ఎమ్మెల్యే అసెంబ్లీ గేటు తాకనివ్వను...పొద్దు గూకిన తరువాత ఏ గూటి పక్షి ఆ గూటికే చేరుతుంది. అధికారం ఏ ఒక్కడి అబ్బ సొత్తూ కాదు... ప్రజలు ఇచ్చిన అధికారం దుర్వినియోగం చేసిన వారికి, అధికారం అడ్డుపెట్టుకుని విర్రవీగిన వారికి శంకరగిరి మాన్యాలే... ఇది జరిగి తీరుతుంది... సరిగ్గా గత అసెంబ్లీ ఎన్నికల్లో ఈ మాటలు యావత్ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పదే పదే వినిపించిన ఈ మాటలు ఎవరి నోట నుండి వచ్చాయో మీకు ఇప్పటికే అర్థమై ఉంటుంది. అవును మీరు ఊహించింది నిజమే... సాక్షాత్తూ నాటి సీఎం కేసీఆర్‌ను ఉద్దేశించి నేటి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేసిన సవాల్ ఇది. ఆ మాట అనడమే కాదు... నిజంగానే ఒక్కరంటే ఒక్కరు కూడా బీఆర్ఎస్ ఎమ్మెల్యే గెలవకుండా చేశాడు. గెలిచిన ఒకే ఒక్క భద్రాచలం ఎమ్మెల్యేను కూడా కాంగ్రెస్ గూటికే రప్పించి తన చాలెంజ్‌ను నిరూపించుకుని అనతికాలంలోనే ఉమ్మడి ఖమ్మం జిల్లా రాజకీయాల్లో అపరచాణక్యుడిలా కీర్తి గడించి కాంగ్రెస్ పార్టీలోనే తనకంటూ ఒక ప్రత్యేకతను చాటుకుని తను ఎమ్మెల్యేగా గెలిచిన తొలిసారే మంత్రిగా బాధ్యతలు తీసుకున్న పొంగులేటి శ్రీనివాసరెడ్డి అలియాస్ శ్రీనన్న కేంద్ర మాజీ మంత్రి రేణుకాచౌదరి, సహచర మంత్రులు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, సీనియర్ మంత్రి తుమ్మలతో కలిసి ప్రస్తుత ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురామరెడ్డి గెలుపే లక్ష్యంగా ముందడుగు వేసి అనతికాలంలోనే కాంగ్రెస్‌లో అందరిని ఐక్యం చేసిన నాయకునిగా ముద్రపడ్డారు.



2 లో..

అనతి కాలంలోనే కాంగ్రెస్‌లో అందరినీ ఐక్యం చేసిన నేర్పరి

గత అసెంబ్లీ ఎన్నికల్లో ఏకంగా కేసీఆర్‌నే సవాల్ చేసి గెలిచిన మార్క్

రేణుకా చౌదరి, సహచర మంత్రులతో ఎంపీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ముందడుగు

కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘురామిరెడ్డి గెలుపు ఖాయమంటున్న పరిశీలకులు

# రబీలో గణనీయంగా తగ్గిన ధాన్యం దిగుబడి

గత యేడాదితో పోలిస్తే సగానికి సగం తగ్గిన వైనం

చింట్లు రకం విత్తనాలు కొంప ముంచా యంటున్న అన్నదాతలు

అశ్వాపురం, ,ప్రభాతవార్త : ఖరీఫ్ సాగులో కన్నా రబీ సాగులో ధాన్యం అధికం గా పండుతాయనేది జగమెరిగిన సత్యం. ఖరీఫ్‌లో వర్షాలు పడుతుండటంతో పొలాలు ఆరాలని, తెగుళ్ళ బారినుండి రక్షించుకోవడానికి రైతులు పొలాలలోని నీరును వెళ్ళ దీస్తుంటారు.అదే రబీ సమయంలో వర్షాలు పడవు క్రమం తప్పకుండా ఆరు తడి పెడు తుండటంతో పైరు ఎదిగి దిగుబడులు పెరుగుతాయి.కౌలు రైతులు కూడా రబీ సాగుకే మక్కువ కనబరుస్తారు.అలాంటిది ఈ సంవత్సరం తుమ్మలచెరువు ఆయకట్టు కింద రబీ సాగుచేసిన రైతులు,కౌలురైతులు మాత్రం నష్టాలొచ్చాయని, పెట్టుబడు లొచ్చాయని, దానికి దానికి సరిపోయిందని శ్రమ వృధా అయిందని పేర్కొంటున్నారు.

మధ్యపేజీలో...



# కంపుకొడుతున్న కొత్తగూడెం



- దుర్గంధం వెదజల్లుతున్న చిన్నబజార్, పెద్దబజార్
- చెత్తాచెదారంతో నిండిపోయిన డ్రైనేజీలు
- నెలల తరబడి శుభ్రం చేయని వైనం
- విజృంభిస్తున్న దోమలతో ప్రజల ఇక్కట్లు
- చోద్యం చూస్తున్న అధికారులు... పట్టించుకోని కౌన్సిలర్
- కమిషనర్‌ను కలిసిన వ్యాపారస్తులు

మధ్యపేజీలో...

కొత్తగూడెం అర్బన్, ప్రభాతవార్త: జిల్లా కేంద్రమైతే పట్టణం రూపురేఖలు మారి పోతాయి... మునుపటి కంటే మరింత అభివృద్ధి చెందుతుందని అందరూ భావించారు కానీ అభివృద్ధి మాట దేవుడెరుగు కానీ... కొత్తగూడెం కంపుకొడు తోందని... దుర్గంధం ఎక్కువవుతోందని... అసలు పారిశుధ్యం అనేది లేకుండా పోయిందని వ్యాపారస్తులు, ప్రజలు చెప్పకనే చెప్తున్నారు.. ప్రతీ రోజు తాము దోమలతో సహజీవనం చేయాల్సి వస్తోందని అంటున్నారు. ప్రధాన వ్యాపార కూడళ్లైన కొత్తగూడెం పెద్దబజార్, చిన్నబజార్లలో డ్రైనేజీలు పూర్తిగా నిండిపోయి దుర్గంధం వెదజల్లుతున్నాయి.

## పాఠశాలల్లో పనులను త్వరితగతిన పూర్తిచేయాలి : సీఎస్ శాంతి కుమారి

3 వ పేజీలో...

# అపరచాణక్యుడు పొంగులేటి శ్రీనన్న

### (మొదటి పేజీ తరువాయి..)

**– అపరచాణక్యుడిలా వ్యూహాలు –**

వాస్తవానికి కాంగ్రెస్ అంటేనే గ్రూపు రాజకీయాలకు కేరాఫ్‌గా చెప్పుకునే నానుడి ఉంది. ఆ గ్రూపు రాజకీయాలే కాంగ్రెస్ పార్టీకి శ్రీరామరక్ష అనే మరో నానుడి కూడా ఉంది. కాగా రాజకీయంగా సామాజికంగా ఎంతో చైతన్యవంతమైన ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 135 ఏండ్ల చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీలో రాణించడం అంటే అంత సులువైన పనికానే కాదు. కానీ తన వ్యూహాత్మకత, రాజకీయ చతురతతో రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఏకంగా బీఆర్ఎస్‌లో తనకు జరిగిన అవమానాన్ని భరించలేక ప్రజానేతగా గుర్తింపు ఉన్నా బీఆర్ఎస్‌లో కొందరి దురహంకారం వల్ల బీఆర్ఎస్‌ను వీడారు. ఈ క్రమంలోనే కాంగ్రెస్‌లో చేరి తన శక్తియుక్తులను వడ్డించి తన వంతుగా కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం శ్రమించారు. అనకున్నట్టుగానే యావత్ తెలంగాణ రాష్ట్రంలో వివిధ నియోజకవర్గాలను కలియ తిరుగుతూ తుమ్మల, భట్టి, రేణుకాచౌదరితో పాటు మాజీ ఎమ్మెల్యేలను ఉమ్మడి జిల్లాలో ఐక్యం చేస్తూ అందరి సహకారంతో కలిసి పనిచేశారు. అపరచాణక్యుడిలా రాష్ట్రంలోనే కాంగ్రెస్ శ్రేణులను ఐక్యం చేసి గెలుపే లక్ష్యంగా ముందకు కదలించిన వారిలో పొంగులేటి ఒకరనడంలో అతిశయోక్తి కాదు.

**– ఖమ్మం ఎంపీ బరిలో రఘురామిరెడ్డి గెలుపే లక్ష్యంగా ప్రచారం –**

వాస్తవానికి పొంగులేటి బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరే నాడు ఖమ్మం ఎంపీ స్థానంలో తను కోరుకున్న వారికే కేటాయిస్తామని ఏఐసీసీ హామీ ఇచ్చినట్టు వార్తలు వచ్చాయి. ఈ క్రమంలోనే అసెంబ్లీ ఎన్నికల్లో అద్వితీయ విజయాన్ని నమోదు చేసుకున్న కాంగ్రెస్ పార్టీ ఆనక ఐదు నెలల్లోనే వచ్చిన పార్లమెంటు ఎన్నికలకు సిద్ధపడింది. ఈ క్రమంలోనే తనకు గతంలో ఇచ్చిన హామీ మేరకు తన సోదరుడైన పొంగులేటి ప్రసాదరెడ్డికి ఎంపీ టికెట్ ఇవ్వాలని పొంగులేటి విశ్వ ప్రయత్నాలు చేశారు. సరిగ్గా ఇదే టికెట్ కోసం తన సహచర మంత్రులైన తుమ్మల తనయుడైన తుమ్మల యుగంధర్‌కు ఎంపీ టికెట్ ఇచ్చేలా పరిశీలించాలని కోరారు. మరో వైపు రాష్ట్ర ఉపముఖ్యమంత్రిగా కొలువుదీరి ఉన్న మధిర ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్క తన సతీమణి నందినికి టికెట్ ఇవ్వాలని ముమ్మరంగా ప్రయత్నాలు చేశారు. ఆది నుండి ఏఐసీసీ దగ్గర పలుకుబడి ఉన్న వ్యక్తిగా పేరున్న భట్టి విక్రమార్క సతీమణికి దాదాపు టికెట్ ఖరారైందన్న చర్చ జరిగింది. కానీ తనదైన శైలిలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి తన సోదరునికి టికెట్ ఇవ్వాలంటూ చేసిన ప్రయత్నాలతో ఏకంగా ఏఐసీసీ సందిగ్ధంలో పడేలా చేసింది. టిపీసీసీ పరిధి దాటిపోయి ఏకంగా ఏఐసీసీ పెద్దలకే తలనొప్పిలా మారింది. టికెట్ కోసం జరుగుతున్న యుద్ధంలో భట్టి, పొంగులేటి, తుమ్మల ఎవరికి వారు ప్రయత్నిస్తూ పైకి మాత్రం కాంగ్రెస్‌లో ఐక్యంగా ఉంటూ వచ్చారు. కాంగ్రెస్ ఎంపీగా టికెట్ ఎవరికి ఇచ్చినా వారిని గెలిపించి పార్లమెంటుకు పంపిస్తామని ప్రజల్లో, కార్యకర్తల్లో ముగ్గురు మంత్రులు జోష్ నింపారు. దీంతో కార్యకర్తల్లో అయోమయం నెలకొంది. అప్పటికే రెండున్నర నెలల కిందట బీఆర్ఎస్ అభ్యర్థిగా పేరు ఖరారై బరిలో ఉన్న తాజా మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు, బీజేపీ తరుపున అభ్యర్థిగా ప్రకటించిన తాండ్ర వినోద్‌రావు తమ ప్రచారాన్ని రెండుసార్లు ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో చుట్టి వచ్చారు. కానీ నామినేషన్ల చివరి రోజు ముందు రోజు రాత్రి ఎట్టకేలకు తన సోదరునికి కేటాయిస్తారని భావించిన ఎంపీ టికెట్‌ను నెహ్రూ కాలం నాటి ఎంపీగా పనిచేసి, నాలుగు సార్లు ఎమ్మెల్యేగా, మరో నాలుగు సార్లు ఎంపీగా పనిచేసిన రామసహాయం సురేందర్‌రెడ్డి తనయుడు, పొంగులేటి వియ్యంకుడు రఘురామిరెడ్డిని ఏఐసీసీ అనూహ్యంగా బరిలో దింపింది. నామినేషన్ చివరిరోజు చివరి గడియల్లో ఎంపీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన అనంతరం కలెక్టరేట్ వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్‌లో టికెట్‌కోసం ప్రయత్నించిన అందరిని ఏకతాటిపైకి తీసుకొచ్చి అభ్యర్థి గెలుపుకోసం వ్యూహం పన్నారు. ఇక కేవలం ప్రచారానికి కేవలం 17 రోజులే ఉండటంతో పగలు రాత్రి తేడా లేకుండా కాలికి బలపం కట్టుకుని ఎంపీ అభ్యర్థి రఘురాంరెడ్డి గెలుపుకోసం పరిశ్రమించారు.

**–ఎంపీగా కాంగ్రెస్ గెలుపు ఖాయమంటున్న పరిశీలకులు –**

ప్రస్తుతం ఖమ్మం ఎంపీగా జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు నల్లేరు మీద నడకే అన్నట్లుగా రాజకీయ పరిశీలకులు ఒక అంచనాకు వచ్చారు. దాదాపు ఖమ్మం, పాలేరు, సత్తుపల్లి, మధిర, వైరా, కొత్తగూడెం, అశ్వారావుపేట నియోజకవర్గాల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ప్రాతినిథ్యం వహిస్తుండటంతో పాటు పార్లమెంటు ఎన్నికల్లో రికార్డు స్థాయి విజయం సాధించి తీరుతామనే కాంగ్రెస్ నేతలు దీమాను వ్యక్తం చేస్తున్నారు. జిల్లాకు అంతకు పరిచయం లేని రఘురామిరెడ్డి గెలుపును సునాయాసం చేసి ఉమ్మడి ఖమ్మంజిల్లా రాజకీయాల్లో సరికొత్త చరిత్రకు నాంది పలుకుతామని కాంగ్రెస్ శ్రేణులు సుస్పష్టం చేస్తున్నారు.

## మానవత్వం చాటుకున్న వైద్యుడు

**రఘునాథపాలెం, మే 17, ప్రభాతవార్త:**



అంగ వైకల్యంతో బాధపడుతూ తరచూ మద్యం మత్తులో భర్త పెడుతున్న చిత్ర హింసలు భరించలేక పుట్టింట్లో తలదాచుకొని చేతిలో చిల్లిగవ్వ లేక తనకు జన్మించిన పాలపట్టడానికి, పాల డబ్బా కొనుగోలు చేయడానికి డబ్బులు లేని పరిస్థితుల్లో గ్రామీణ వైద్యుడు మానవత్వంతో చాటుకున్న అతని ఉదార స్వభావంతో ఆ కుటుంబానికి చేయూత అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మంలోని రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్వగృహంలో రూ.45వేలు అందజేశారు. ఏన్కూరు మండలానికి చెందిన గ్రామీణ వైద్యులు కొలిశెట్టి నరేష్ తన వంతుగా సహాయం చేసి పదిమందిని సోషల్ మీడియా ద్వారా సహాయాన్ని అర్జించి నరేష్ సొంతంగా రూ.18వేలు దాతల సహకారంతో వచ్చిన రూ.30వేలు కలిపి మొత్తం 45వేలు మంత్రి చేతుల మీదుగా అందించి ఉదార స్వభావాన్ని చాటుకున్నారు. నిరుపేద బంజార మహిళ లావుడ్యా స్వప్న పుట్టుకతోనే అంగ వైకల్యంతో ఇబ్బంది పడుతుంది. తన భర్త పెడుతున్న చిత్ర హింసలు భరించలేక చాలా సార్లు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన అనంతరం పలు మార్లు కౌన్సిలింగ్ నిర్వహించినప్పటికి భర్త వైఖరిలో మార్పు లేదు. ఇదే సందర్భంలో డెలవరి అయిన నాటి నుంచి తనకు అంగ వైకల్యం ఉండటంతో కనీసం పుట్టిన బిడ్డకు పాలు పట్టడానికి తల్లి దగ్గర లేని పరిస్థితుల్లో విధి వక్రికరించి ఆమె పరిస్థితి నరేష్ ద్వారా తెలుసుకున్నారు. కనీసం రూ.1000/-లు ఖర్చు చేస్తే మూడు రోజులకు కూడా పాలడబ్బా కొనలేని పరిస్థితుల్లో కూడా పుట్టింటోళ్ల పరిస్థితి కూడా అత్యంత దయనీయంగా ఉంది. వికలాంగురాలు కావడంతో కూలి నాలి పనిచేసుకొని కాలం వెళ్ల దీయాలన్నా ఎవరు పనిలో పెట్టుకోవడం లేదు. సోషల్ మీడియా ద్వారా స్వప్న దీన గాధ తెలుసుక్ను వైద్యుడు నరేష్ ఆశ్రయించడంతో ఆమెకు ఈ ఆర్థిక సహాయాన్ని మంత్రి ద్వారా అందజేశారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపడుతున్న నరేష్‌ను మంత్రి శ్రీనివాసరెడ్డి దంపతులు అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్‌రెడ్డి, బాలసాని లక్ష్మినారాయణ, పిడమర్తి రవి, మువ్వా విజయ్‌బాబు, క్యాంప్ ఇంచార్జి తుంబూరు దయాకర్ రెడ్డి, కార్పొరేటర్లు కమర్తపు మురళి తదితరులు గ్రామీణ వైద్యుడు మంత్రి సమక్షంలో అభినందించారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**కార్పొరేషన్ ప్రభాతవార్త**

ఖమ్మం టౌన్ పరిధిలో గల దంసాలాపురం సబ్‌స్టేషన్ పరిధిలో మరమ్మత్తుల నిమిత్తం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగునట్టు ఏఈ ఎండి అబ్దుల్ తెలిపారు. సంభానీ నగర్, శ్రీరాంనగర్ రోడ్ నెంబర్ 1 నుండి 14, దంసాలపురం ఓల్డ్ కాలనీ, న్యూ కాలనీ, సీతారాంపురం, కొత్తూరు, ఎస్‌బీఐటీ రోడ్డు ఏరియా, హార్వెస్ట్ స్కూల్‌ఏరియా, అబ్దుల్ కలాం నగర్, ముస్తఫా నగర్, బోనకల్ క్రాస్ రోడ్డు పెట్రోల్ బంక్, చెరువు బజార్, ఏకలవ్య నగర్, అల్లిపురం రోడ్డు, బృందావనం కాలనీ, లోటస్ హిల్స్, ఈ ఏరియాలలో ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకూ కరెంట్ సరఫరా నిలిపివేయనున్నట్టు తెలిపారు.

## ఖమ్మం కలెక్టర్‌కు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ప్రశంసలు

**ఖమ్మం, మే17, ప్రభాతవార్త:**

ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా చేపట్టిన మౌళిక వసతుల పనులను సకాలంలో పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలిపారు. శుక్రవారం హైద్రాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలచే అభివృద్ధి పనులు, ధరణి దరఖాస్తులు, ధాన్యం కొనుగోలు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్‌లతో వీడియో సమావేశం నిర్వహించి సమీక్షించారు. ఖమ్మం నూతన కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్, అదనపు కలెక్టర్లు బి.సత్యప్రసాద్, డి.మధుసూదన్ నాయక్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్‌సురభిలతో కలిసి ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎస్ శాంతికుమారి మాట్లాడుతూ లోక్‌సభ ఎన్నికల పోలింగ్‌ను విజయవంతంగా నిర్వహించడంలో కలెక్టర్‌లు, ఇతర ఉన్నతాధికారులు, ప్రభుత్వ సిబ్బంది పోషించిన పాత్రను అభినందించారు. ఎన్నికల్లో ఖమ్మం జిల్లా కలెక్టర్, జిల్లా రిటర్నింగ్ అధికారి వి.పి.గౌతమ్ చేసిన కృషిని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ప్రత్యేకంగా ప్రశంసించారు.

ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతులను అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా కల్పించేందుకు ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కలెక్టర్లు మంచి పురోగతి సాధించారని, దాదాపు ప్రతి ప్రభుత్వ పాఠశాలకు అమ్మ ఆదర్శ కమిటీని ఏర్పాటు చేసి కనీస మౌళిక సదుపాయల పనులు గ్రౌండ్ చేయడం జరిగిందని సీఎస్ తెలిపారు. అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన కనీస మౌళిక వసతుల అభివృద్ధి పనులు సకాలంలో పూర్తిచేయాలని, పాఠశాలలను పున: ప్రారంభించేందుకు మనకు మరో 20రోజుల గడువు మాత్రమే ఉందని, ఆ లోగా మంజూరు చేసిన అభివృద్ధి పనులను తప్పనిసరిగా పూర్తి చేసి పాఠశాలను ప్రారంభించేందుకు సన్నద్ధం కావాలని సిఎస్ కలెక్టర్లను ఆదేశించారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో బాలికల సంఖ్య ప్రకారం తప్పనిసరిగా ప్రత్యేకంగా టాయిలెట్లు ఉండాలని, వీటిని అత్యంత ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని సీఎస్ ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలకు పెయింటింగ్ వేయాలని, ప్రభుత్వ పాఠశాలలకు అవసరమైన చోట పెయింటింగ్ పనులు సైతం చేపట్టాలని, మంజూరు చేసి ఇప్పటి వరకు గ్రౌండ్ కాని పనులు త్వరితగతిన గ్రౌండ్ చేయాలని సీఎస్ సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల స్కూలు యూనిఫామ్ జిల్లాలకు చేరుతున్నాయని, ఇప్పటి వరకు 17 జిల్లాలకు బట్టలు చేరాయని, మరో 3రోజుల్లో మిగిలిన జిల్లాలకు యూనిఫామ్ బట్టలు చేరతాయని సిఎస్ తెలిపారు. జిల్లాలో కుట్టు మిషన్లలో అనుభవం కలిగిన గుర్తించి స్వశక్తి మహిళా సంఘాలకు స్కూల్ యూనిఫాంలు కుట్టే ఆర్డర్ అందించాలని సిఎస్ కలెక్టర్లకు సూచించారు. పాఠశాలలు పున: ప్రారంభానికి ముందే విద్యార్థులందరికి తప్పనిసరిగా యూనిఫారంలు అందించే విధంగా సన్నద్ధమయ్యేలా రెగ్యులర్‌గా మానిటరింగ్ చేయాలని సీఎస్ సూచించారు.

ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం లక్ష్యంగా మార్చి 15 నుంచి ప్రత్యేక డ్రైవ్ చేపట్టి లక్షా 15వేల దరఖాస్తులను పరిష్కరించామని, లోక్‌సభ ఎన్నికల పోలింగ్ ముగిసినందున మరోసారి ధరణి దరఖాస్తుల ప్రత్యేక డ్రైవ్ పున: ప్రారంభించాలని మే చివరి నాటికి ధరణి పెండింగ్ దరఖాస్తులను పూర్తిస్థాయిలో పరిష్కరించాలని, ధరణి దరఖాస్తుల పరిష్కారంపై జిల్లా కలెక్టర్లు రెగ్యులర్‌గా తహశీల్దారులతో సమావేశం నిర్వహించి గ్రామాల వారీగా పెండిగ్ సమస్యలను పరిశీలించి సత్వర పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేందుకు అవసరమైన మార్పులు ధరణి మాడ్యుల్స్‌లలో చేయడం జరిగిందని సిఎస్ తెలిపారు. ప్రజావాణి దరఖాస్తులలో రెవిన్యూ, ధరణి సంబంధిత సమస్యలు అధికంగా వస్తున్నాయని వీటిని ప్రత్యేక శ్రద్ధతో పరిష్కరించాలని అన్నారు. డిసెంబర్ 8న ప్రజావాణి కార్యక్రమాన్ని మన రాష్ట్రంలో ప్రారంభించామని, ఎన్నికల నేపథ్యంలో జూన్ 7వరకు ప్రజావాణి కార్యక్రమాన్ని నిలిపివేశామని, ప్రజావాణి కార్యక్రమం పున:ప్రారంభానికి ముందే పెండింగ్ ప్రజావాణి దరఖాస్తులు పూర్తిస్థాయిలో పరిష్కరించాలని సీఎస్ అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా మద్దతు ధరపై కొనుగోలు చేసి రైతులకు చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ధాన్యాన్ని ఎప్పటికప్పుడు సంబంధిత రైస్ మిల్లులకు తరలించాలని మిల్లుల వద్ద ఎటువంటి కోతలు విధించడానికి వీలులేదని, ఆకాల వర్షాల నేపథ్యంలో కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన టార్పాలిన్లు అందుబాటులో పెట్టాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చిన నాణ్యమైన ధాన్యాన్ని ఆలస్యం లేకుండా సత్వరమే కొనుగోలు జరిగేలా చూడాలని అన్నారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ విపిగౌతమ్ మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా కనీస మౌళిక సదుపాయాలైన టాయిలెట్లు, త్రాగునీరు, చిన్న చిన్న రిపేర్ల పనులు పూర్తి చేస్తున్నామని, చేసిన పనులను నమోదు చేసి సకాలంలో బిల్లులు చెల్లింపులు చేస్తున్నామని అన్నారు. 753 పాఠశాలల్లో పనులు చేపట్టగా, 701 పాఠశాలల్లో విద్యుద్దీకరణ పనులు పూర్తయ్యాయని తెలిపారు. 217 పాఠశాలల్లో ప్రతిపాదిత పనులన్నిపూర్తి అయ్యాయని, మిగతా చోట్ల పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. మంజూరైన రూ.21కోట్లలో, ఇప్పటికి రూ.5.18కోట్లు ఖర్చు చేసినట్లు ఆయన అన్నారు. పాఠశాలలు పున: ప్రారంభం లోగా పనులన్నీ పూర్తి అవుతాయని ఆయన అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసి సకాలంలో రైస్ మిల్లులకు ధాన్యాన్ని తరలిస్తున్నామని తెలిపారు. సీఎంఆర్ రైస్ మిల్లింగ్ ప్రక్రియ జరుగుతుందని త్వరితగతిన డెలీవరి పూర్తి చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారిణి రాజేశ్వరి, డిఇఓ సోమశేఖరశర్మ, డిఆర్డీఓ సన్యాసయ్య, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్‌కుమార్, జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, జిల్లా పౌరసరఫరాల మేనేజర్ శ్రీలత, ఎస్ఇలు చంద్రమౌళి, శ్యామ్ ప్రసాద్, జిల్లా మార్కెటింగ్ అధికారి అలీమ్, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాస్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో పనులను త్వరితగతిన

# పూర్తిచేయాలిః సీఎస్ శాంతి కుమారి

### - రాష్ట్రస్థాయి ఉన్నతాధికారుల సమావేశంలో పాల్గోన్న జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల, అదనపు కలెకర్లు






కొత్తగూడెం కలెక్టరేట్, ప్రభాతవార్త: పాఠశాలల్లో కనీస సదుపాయాలను జూన్ 10లోపు, మంజూరైన పనులను 20రోజుల్లోగా పూర్తిచేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) శాంతికుమారి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్రస్థాయి ఉన్నతస్థాయి అధికారులతో నిర్వహించిన వీడియో సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల, అదనపు కలెక్టర్లు విద్యాచందన, వేణుగోపాల్ పాల్గోన్నారు. పాఠశాలల్లో మౌళిక సదుపాయాల ఏర్పాటు, ధరణి దరఖాస్తుల పరిష్కరణ, ధాన్యం కోనుగోలు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పనులు తదితర అంశాలపై సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఎస్ మాట్లాడుతు అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక సదుపాయాల ఏర్పాటు పనుల్లో పురోగతి కనిపిస్తుందన్నారు. ప్రతి పాఠశాలలో కమిటిల ఆధ్వర్యంలో పనులు మొదలయ్యాయన్నారు. 20రోజుల్లో పాఠశాలలు పున:ప్రారంభమవుతున్న క్రమంలో మంజూరైన పనులను త్వరితగతిన పూర్తి చేసి సన్నద్ధంగా ఉండాలన్నారు. ప్రతిపాఠశాలలో బాలికల సంఖ్యకు తగినన్ని మరుగుదోడ్లు ఉండేలా పనుల్లో ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు. అంగన్‌వాడి కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలకు పెయింటింగ్ చేయించాలన్నారు. మంజూరైన మొదలవని పనులను త్వరితగతిన ప్రారంభించాలన్నారు. కుట్టుపనిలో అనుభవమున్న స్వశక్తి మహిళా సంఘాలకు విద్యార్థుల ఏకరూప దుస్తుల పనులు కేటాయించాలన్నారు. విద్యాసంవత్సరం ప్రారంభం నాటికే యూనిఫాంలను అందేలా చూడాలన్నారు. ధరణి స్పెషల్ డ్రైవ్‌ను మరొసారి ప్రారంభించి మే నెల చివరి నాటికి పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలన్నారు. దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేందుకు మాడ్యుల్స్ లో అవసరమైన మార్పులు చేశామన్నారు. ప్రజావాణి పున:ప్రారంభానికి ముందే పెడింగ్ దరఖాస్తులను పరిష్కరించాలన్నారు. కోనుగోలు కేంద్రాల్లో మద్దతు ధరకు నాణ్యమైన ధాన్యాన్ని కోనుగోలు చేసి రైతులకు చెల్లింపులకు చర్యలు తీసుకోవాలన్నారు. ధాన్యాన్ని రైస్‌మిల్లులకు తరలించాలన్నారు. వర్షాలకు ధాన్యం తడవకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. కోనుగోళ్లు సత్వరమే జరిగేలా చూడాలన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతు ఆదర్శ కమిటీల ద్వారా పాఠశాలల్లో మౌళిక సదుపాయాల ఏర్పాటు పనులు పూర్తిచేస్తున్నామన్నారు. నాణ్యతతో పూర్తిచేసిన పనులకు బిల్లులు ఇస్తున్నామన్నారు. కేంద్రాల్లో ధాన్యాన్ని కోనుగోలు చేసి మిల్లులకు తరలిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక డిప్యూటి కలెక్టర్ కాశయ్య, ఆర్డీవోలు మధు, దామోదర్‌రావు, డీడీ ట్రైబల్ వెల్ఫేర్ మణెమ్మ, డీసీవో రుక్మిణి, వ్యవసాయశాఖ అధికారి బాబురావు, మైనార్టీ సంక్షేమాధికారి సంజీవరావు, బీసీ సంక్షేమాధికారి ఇందిరా, డీఎం సివిల్ సప్లై త్రినాథ్ బాబు, డీసీవో ఖుర్షిద్ పాల్గోన్నారు.

## పట్టభద్రులకు ఉద్యోగ ఫలాలు అందాలి

### -పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల స్వతంత్ర అభ్యర్థి మిమిక్రీ రమేష్



భద్రాచలం టౌన్,ప్రభాతవార్త: చదువుకున్న పట్టభద్రులకు ఉద్యోగ ఉపాధి సౌకర్యాలు కల్పించాలని, ఎమ్మెల్సీగా తనకు ఒక్క అవకాశం ఇస్తే పట్టభద్రులకు ఉద్యోగ ఫలాలు అందేలా తనదైన శైలిలో ప్రయత్నిస్తానని ప్రముఖ అంతర్జాతీయ, సినీ మిమిక్రీ కళాకారులు, ఖమ్మం, వరంగల్, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల స్వతంత్ర అభ్యర్థి మిమిక్రీ రమేష్ వెల్లడించారు. భద్రాచలంలో శుక్రవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా భద్రాచలం రామాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పాత్రికేయ సమావేశంలో మాట్లాడాఆరు. రాజకీయాలకతీతంగా తాను స్వతంత్ర అభ్యర్థిగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో బరిలో దిగానని తెలిపారు. ఈ మూడు జిల్లాల పరిధిలో ఉన్న గ్రాడ్యుయేట్స్‌తో తనకు చక్కని సంబంధాలు ఉన్నాయని వెల్లడించారు. చదువుకున్న నిరుద్యోగులు ఎంతగానో ఇబ్బందులు పడుతున్నారని, వారి సమస్యలు తనకు తెలుసని, పట్టభద్రుల సమస్యల పరిష్కారం కోసం శాసనమండలిలో ప్రవేశించడానికి పట్టభద్రులు తనకు ఓటేసి గెలిపించాలని కోరారు. భద్రాద్రి రాముని దీవెనలతో తాను ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుస్తానన్న నమ్మకం తనకుందన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం, పేదల సంక్షేమం కోసం, యువత బాగు కోసమే తాను ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో దిగానని తెలిపారు. తనకు అందరితో పరిచయాలు ఉన్నాయని, తాను గెలిస్తే తప్పకుండా యువత అభివృద్ధికి పెద్దపీట వేస్తానని తెలిపారు. విద్యారంగంలో ఇంకా చక్కని మార్పులు చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. నిరుద్యోగ సమస్యను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. అనేక మంది యువత డిగ్రీ, పీజీ పట్టా పుచ్చుకొని ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక పడరాని పాట్లు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గతం కంటే చదువుకునే వారి సంఖ్య బాగా పెరిగిందని, కానీ అందుకు తగ్గ ఉద్యోగ ఉపాధి అవకాశాలు మాత్రం పెరగటం లేదని, పెద్ద సంఖ్యలో నోటిఫికేషన్లు విడుదల చేసి యువతను ప్రభుత్వం ఉద్యోగులుగా తీర్చిదిద్దాలని ఆయన డిమాండ్ చేశారు. స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న తన సీరియల్ నెంబర్ 31లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. ఈ విలేకరుల సమావేశంలో రమేష్ మిత్రులు ఎస్‌కే.అజీమ్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఆటో డ్రైవర్ మృతి



మణుగూరు, ప్రభాతవార్త, మే 17 : మణుగూరు మండలంలో శుక్రవారం కారు ఆటో ఢీకొని ఆటో డ్రైవర్ మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... మణుగూరు మండలంలోని రాజుపేట గ్రామానికి చెందిన ఊడల నరేష్(42) అనే ఆటో డ్రైవర్ బండారుగూడెం నుండి రాజుపేట వెళ్తుండగా మణుగూరు నుండి వస్తున్న కారు మార్గమధ్యలో ఓల్డ్ స్టోర్స్ సమీపంలో ప్రధానరహదారిపై ఆటోను కారు ఢీకొట్టడంతో ప్రమాదంలో నరేష్ తీవ్రంగా గాయపడ్డాడు. ఈ ప్రమాదంలో గాయపడిన ఆటో డ్రైవర్ నరేష్ ను ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. సంఘటన స్థలాన్ని మణుగూరు ఎస్సై రాజేష్ పరిశీలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## మొదటి ప్రాధాన్యత ఓటు తీన్మార్ మల్లన్న కు ఓటు వేయండి

కారేపల్లి, మే 17, ప్రభాతవార్త : రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మాదారం పిఎస్ఆర్ యూత్ అధ్యక్షులు ముత్యాల సురేష్ అన్నారు. శుక్రవాం ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలపై పోరాటమే తన యజెండాగా తీన్మార్ మల్లన్న ధైర్య సాహసాలు ప్రజాస్వామ్య మనుగడకి అవసరమని, నిత్యం ప్రజల సమస్యలపై పోరాడే వ్యక్తినే గెలిపించాలని అన్నారు. పేద బలహీన వర్గాల ఆశాజ్యోతి నిరంతరం పేద ప్రజల కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప వ్యక్తి అని, ఎన్ని అడ్డంకులు అవతారాలు ఎదురైనా నేనున్నాను అంటూ ప్రజల పక్షాన నిలబడి పోరాడిన వ్యక్తి తీన్మార్ మల్లన్న అని అన్నారు. గత ప్రభుత్వంలో జరిగిన అరాచకలను ఎప్పటికప్పుడు ప్రజల ముందు ఉంచి నిజమైన జర్నలిస్టుగా ప్రజలకు వివరించిన తీన్మార్ మల్లన్న ను కాంగ్రెస్ పార్టీ గుర్తించి, పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా నియమించడం చాలా సంతోషకరమైన విషయమని అన్నారు ఈ నెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులు కార్యకర్త సైనికులవలే పనిచేస్తూ తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఎమ్మెల్సీ ఓట్లు వేసే విధంగా సహకరించాలని ఈ సందర్భంగా సురేష్ తెలిపారు.

## నేరాలు-దారుణాలు

## ఫోక్సో కేసులో వ్యక్తికి 20 ఏళ్లు కఠిన కారాగార శిక్ష



కొత్తగూడెం లీగల్, మే 17 - ప్రభాతవార్త: ఫోక్సో కేసులో వ్యక్తికి 20 ఏళ్లు కఠిన కారాగార శిక్ష విధిస్తూ జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్‌వసంత్ శుక్రవారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి... బాధితురాలు తన కాళ్లకు పక్షవాతం వచ్చి నడవలేని స్థితిలో ఉండగా ఆమె తల్లిదండ్రులు నాటు వైద్యం చేయించేందుకు ఖమ్మం నుంచి బాధితురాలి అమ్మమ్మ నివసిస్తున్న జిల్లాలోని అశాపురం మండలం మంచికంటి నగర్‌లో వదిలి వెళ్లేవారు. ఈ విధంగా వైద్యం చేయించుకుంటున్న బాధితురాలిని ఇంటి సమీపంలోనే ఉన్న జవ్వాజి సాంబశివరావు 2021 డిసెంబర్ 30న ఒంటరిగా ఉన్న మైనర్ బాలికను తన ఇంటల్లో టీవీ చూపిస్తాననే నెపంతో అక్రమంగా బాధితురాలి ఇంటిలో ప్రవేశించి ఆ బాధితురాలిని బలవంతంగా అతని ఇంట్లోకి ఎత్తుకొని వెళ్లి అఘాయిత్యానికి పాల్పడ్డాడు. మైనర్ బాలిక కేకలు వేయగా బయటకు వదిలి పరారయ్యాడు. తనకు జరిగిన విషయాన్ని ఏడుసూనత కూలి నుంచి వచ్చిన అమ్మమ్మకు బాధితురాలు చెప్పగా అమ్మాయి తల్లిదండ్రులకు చెప్పి మరుసటి రోజు ఫిర్యాదు చేయగా అప్పటి అశ్వాపురం పోలీస్ ఇన్‌స్పెక్టర్ సీహెచ్ శ్రీనివాస్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు అనంతరం కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేశారు. 12 మంది సాక్షుల విచారణ అనంతరం సాంబశివరావుపై నేరం రుజువైనందున 20 సంవత్సరాలు కఠిన కారాగార శిక్షతో పాటు రూ.5 వేలు జరిమానా విధిస్తూ బాధితురాలికి పునరావాస పరిహారం కింద రూ.5 లక్షలు చెల్లించే విధోంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థను ఆదేశించారు. స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వెలగల నాగిరెడ్డి ప్రాసిక్యూషన్ నిర్వహించగా లైజన్ ఆఫీసర్ హరిగోపాల్, కోర్టు డ్యూటీ ఆఫీసర్ పీసీ మాలోత్ ఈశ్వర్‌లు సహకరించారు.

## రికవరీ చేసిన లగేజీ బ్యాగు అందజేసిన రైల్వే పోలీసులు



కొత్తగూడెం అర్బన్, మే 17 - ప్రభాతవార్త: రైల్ మడాడ్ ఫిర్యాదు ఆధారంగా ప్యాసింజర్ పోగొట్టుకున్న లగేజీ బ్యాగును రైల్వే పోలీసులు అందించారు. హెచ్‌సీ పి.శ్రీనివాసరావు ట్రైన్ నంబర్ 12745 నుంచి ఆ లగేజీ బ్యాగును రికవరీ చేశారు. బ్యాగు మణుగూరు వద్ద తిరిగి పొందబడింది. తర్వాత భద్రాచలం పోస్టుకు పంపించారు. అదే బ్యాగును శ్రీను అనే ఫిర్యాదు దారుడికి అందజేశారు. సుజాతనగర్‌కు చెందిన యూనిస్ అనే వ్యక్తి స్పష్టమైన రశీదు కింద రూ.3 వేలు విలువైన కొత్త దుప్పటి, చెప్పులు ఉన్నాయి. రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ భారతీయ రైల్వేలకు సంబంధించిన ఏదైనా సమస్య కోసం టోల్ ఫ్రీ నంబర్ 139ని ఉపయోగించాలని ప్రజలు సూచించారు.




# గిరిజన గురుకుల పీవీటీజీ ఆదిమ గిరిజన తెగల కళాశాలలో ధరఖాస్తుల ఆహ్వానం

**-ఐటిడిఏ పీవో ప్రతీక్‌జైన్**

*భద్రాచలం ప్రభాతవార్త:*

2024-25 విద్యా సంవత్సరానికి తెలంగాణ రాష్ట్రంలో నడపబడుతున్న 02 గిరిజన గురుకుల పీవీటీజీ ఆదిమ గిరిజన తెగల కళాశాలలో టిటిడబ్ల్యూఆర్, పివిటిజి-సీఓఈ(బాలురు), టీటీడబ్ల్యూఆర్, పివిటిజి-సీఓఈ(బాలికలు) హయత్ నగర్, హైదరబాద్ నందు ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశం పొందుటకు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గల కొండ రెడ్డి, చెంచు, కొలమ్, తోటి, కొలవర్, తెగకు చెందిన బాలురు, బాలికలు పదవ తరగతి నందు 2022-23, 2023-24 విద్యా సంవత్సరంలో ఉత్తీర్ణులైన విద్యార్థుల నుండి దరఖాస్తులను కోరుచున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రవేశం పొందగూరు కళాశాలలు టీటీడబ్ల్యూఆర్, పివిటిజి, సిఓఈ బాలుర హయత్ నగర్‌లో(ఎంపీసీ, బైపిసి, సిఈసీ, హెచ్ఈసీ), టిటిడబ్ల్యూఆర్, పివిటిజి-సీఓఈ బాలికలు హయత్ నగర్(ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, హెచ్ఈసీలలో సీట్లు కలవని ఆయన అన్నారు. పై కళాశాలలో అడ్మిషన్స్ పొందిన వారికి ఉచిత విద్య, హాస్టల్ వసతి కల్పించి, ఉచిత భోజన వసతి సదుపాయం కల్పించడంతోపాటు నోట్ బుక్స్, పాఠ్యపుస్తకాలు, యూనిఫాం మూడు జతలు, నైట్ డ్రెస్సులు, స్పోర్ట్ డ్రెస్సులు, స్పోర్ట్స్ కాలేజీ బ్యాగు, ట్రంక్ పెట్టెలు, బెడ్ షీట్స్, టవల్, ప్లేట్లు, గ్లాసు, కాస్మెటిక్ చార్జెస్ సబ్బులు, బార్బర్ చార్జెస్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు.



ఈ కళాశాలలో చేఇరన విద్యార్థులకు ఎంపీసీ గ్రూపులో ఆసక్తి ఉన్న విద్యార్థులకు మొదటి సంవత్స రంలో ప్రారంబం నుంచి ఫ్రీగా ఎన్ఐటీ(జెఈఈ మెయిన్స్), ఐఐటీ(జెఈఈ అడ్వాన్స్) కోచింగ్ క్యాంపులు నిర్వహించి ప్రత్యేమైన తరగతులు నిర్వహించడం జరుగుతుందని, బైపీసీ గ్రూపులో ఆసక్తి ఉన్న విద్యార్థులకు మొదటి సంవత్సరం ప్రారంభం నుంచే నీట్(మెడిసిన్), ఈఏపీసీఈటీ(అగ్రికల్చర్, బీఫార్మసీ) కోచింగ్ క్యాంపు నిర్వహించి ప్రత్యేకమైన తరగతులు నిర్వహించడం జరుగుతుందని, సీఈసీ, హెచ్ఈసీ గ్రూపులో ఆసక్తి ఉన్న విద్యార్థులకు మొదటి సంవత్సరం ప్రారంభం నుంచే లా సెట్, సీయు సెట్, ప్రత్యేకమైన తరగతులు నిర్వహించడం జరుగుతుందని, హయ్యర్ ఎడ్యుకేషన్‌కు సంబంధించి ప్రభుత్వం తరపున ఎన్నో అవకాశాలు కల్పిస్తామని, గత సంవత్సరం ఈ కళాశాలలో నీట్‌లో 3 సీట్లు, ఐఐటీలో 2 సీట్లు, ఫార్మసీలో 6 సీట్లు, ఇంజనీరింగ్‌లో 10 సీట్లు, సీయు సెట్‌లో ఒక సీటు, లా సెట్‌లో 2 సీట్లు సాధించడం జరిగిందని అన్నారు. కావున అర్హత గల విద్యార్థులు తమ దరఖాస్తులను ప్రాంతీయ సమన్వయ అధికారి ఖమ్మం రీజియన్ వారి కార్యాలయం నందు పనివేళల్లో ఈనెల 18 నుండి 30వ తేదీ వరకు దరఖాస్తులు సమర్పించాలని, తదుపరి వివరాల కొరకు 95507 30261, 9440 398 993, 9640 853914 చరవాణి నెంబర్లకు ఫోన్ చేసి తెలుసుకోవాలని ఆయన అన్నారు.

## వైభవంగా వీరబ్రహ్మేంద్రస్వామి వారి 331వ ఆరాధన మహోత్సవాలు

**-స్వామి వారిని దర్శించుకుని**

**పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే డా.తెల్లం**

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*



భద్రాచలం పట్టణంలోని గోల్డ్‌స్మిత్ కాలనీలో వేంచేసి ఉన్న శ్రీగోవింద మాంబ సమేత పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి 331వ ఆరాధన మహోత్సవాలు శుక్రవారం వైభవంగా జరిగాయి. ఈ మహోత్సవాలకు భద్రాచలం శాసనసభ్యుడు డా.తెల్లం వెంకట్రావు ముఖ్య అతిథిగా హాజరై స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలను నిర్వహించుకున్నారు. అనంతరం దేవస్థానం ఆవరణంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. వందలాది మంది భక్తులు శ్రీస్వామి వారి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు అనుగోజు నాగభూషణం, కార్యదర్శి ముగడ హరినాథ్, కోశాధికారి ఆలేటి వెంకట నాగేశ్వరాచారి, విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు అనుగోజు నర్సింహాచారి, కార్యదర్శి పెద్దోట సత్యనారాయణ, కోశాధికారి త్రివిక్రమ్, దార్ల బ్రహ్మానందం, ఆరటికట్ల రాము, కేతినేని లలిత, భీమవరపు వెంకట్‌రెడ్డి, గాదె మాధవరెడ్డి, గుంటుపల్లి లక్ష్మీభాయమ్మ, అప్పారి రాము, బొద్దోజు శ్రీను, కే.రాము, కమిటీ సభ్యులు, కాలనీవాసులు భక్తులు పాల్గొన్నారు.

## రామయ్య సేవలో శ్రీశ్రీశ్రీత్రిదండి దేవానంద రామానుజ జీయర్ స్వామి

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని శ్రీశ్రీశ్రీత్రిదండి దేవానంద రామానుజ జీయర్ స్వామి ముందుగా ఈయనకు దేవస్థాన అర్చకస్వాములు, దేవస్థాన అధికారులు మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. ముందుగా ధ్వజపీఠంను దర్శించుకుని అంతరాలయం చుట్టూ ప్రదక్షిణ గావించి, అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం దేవస్థానంలోని అనుబంధ ఆలయమైన శ్రీలక్ష్మీతాయారు అమ్మవారి సన్నిధిలో వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*

భద్రాచలం పట్టణంలోని ఐటిడిఏ రోడ్డులో గల 11 కేవీ లైన్‌లలో మరమ్మత్తులు చేస్తున్నామని దాని కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ అధికారులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. పట్టణంలోని ఐటిడిఏ రోడ్డు, ఆదర్శనగర్, రాజీవ్‌నగర్, సుందరయ్యనగర్ ఏరియాలలో విద్యుత్ అంతరాయం కలుగుతుందని, కావున వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

## చిన్ననాటి మిత్రుడికి ఆర్థిక సహాయం

*బూర్గంపహాడ్ ప్రభాతవార్త:*



బూర్గంపహాడ్ మండలంలోని సారపాక గ్రామంలో ఉన్నటువంటి సెంట్ తెరిసా హై స్కూల్ 2001-2002 పదవ తరగతి మిత్రులు తన తోటి స్నేహితుడైన చిన్ననాటి మిత్రుడు జబ్బర్ ఇటీవల హై బీపీ కారణంగా పక్షవాతం రావడంతో శుక్రవారం నరేష్, రామ్‌లాల్, ప్రభుకుమార్, సిద్ధిక్, ఆలీ, రాజా ద్వారా మిత్రులు ఇచ్చిన అమౌంట్ తమ మిత్రుడు బబ్బర్‌కి రూ.20వేలు ఆర్థిక సహాయం అందజేశారు. అట్టి అమౌంట్ అందజేయడంతో మిత్రులకు జబ్బర్ కృతజ్ఞతలు తెలియజేసారు. తన మిత్రుడికి ఎటువంటి సహాయం అందించడానికి అయినా మేం సిద్ధంగా ఉన్నామ్ అంటూ తనకు భరోసా కల్పించారు.

## తునికాకు కట్ట రేటును నిర్ణయించాలి

*దుమ్ముగూడెం ప్రభాతవార్త:*

దుమ్ముగూడెం మండలంలో తునికాకు కళాలను తనిఖీ చేసిన పరిశీలించిన సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ అనుబంధ సంఘం ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం భద్రాచలం డివిజన్ కార్యదర్శి సాయన్న పరిశీలించిన సందర్భంగా సాయన్న మాట్లాడుతూ.. పైడిగూడెం చింత కుప్ప తునికాకు కళ్ళంలో కట్టలు కొనుగోలు చేస్తున్న కళ్ళెందారులను సూపర్వైజర్ ఉమర్‌ని కట్ట రేటు నిర్ణయించిన పత్రాన్ని అండగా కాంట్రాక్టర్ కార్మికులకు మధ్య చర్చ జరగలేదని, అందుకనే తునికాకు కట్ట రేటు నిర్ణయించిన పత్రాలు మా దగ్గర లేవని అన్నారని తెలిపారు. వెంటనే దుమ్ముగూడెం తహసిల్దార్ కాంట్రాక్టర్‌ను పిలిచి చర్చలు జరిపి కట్ట రేటు నిర్ణయించాలని, కలియదారుల కమిషన్ పెంచాలని, తునికాకు సేకరణ కార్మికులకు కలంలోనే డబ్బులు ఇవ్వాలని, పెండింగ్‌లో ఉన్న బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు.



## ఘనంగా శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి 331వ ఆరాధన మహోత్సవం

**-విశేషంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమం**

*బూర్గంపహాడ్ ప్రభాతవార్త:*



మండల కేంద్రమైన బూర్గంపహాడ్‌లో శ్రీ గోవిందమాంబా సమేత వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయము స్థానిక మండల విశ్వబ్రాహ్మణ సంఘం నాయకుల ఆధ్వర్యంలో శ్రీ పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి వారి 331వ ఆరాధనా మహోత్సవ కార్యక్రమం అత్యంత వైభవపేతంగా జరిగింది. తెల్లవారు జామునుండి భక్తులు శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామివారిని దర్శించుకుని, తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామి కృఫకు పాత్రులైయ్యారు. కమిటీ వారు మాట్లాడుతూ.. స్వామి వారు వైశాఖ శుద్ధ దశమి రోజున సజీవ సమాధి చెందిన రోజున ఆరాధన మహోత్సవాన్ని నిర్వహిస్తారని ఆలయ కమిటీ వారు తెలిపారు. భూత, భవిష్యత, వర్తమాన కాలజ్ఞానాన్ని రచించిన కలియుగ దైవము వీరబ్రహ్మేంద్ర స్వామివారి ఆశీస్సులు అందరికీ ఉండాలని స్వామివారిని కోరుకుంటున్నట్లు తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో విశేషంగా భక్తులు పాల్గొని స్వామివారి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. అందరికీ స్వామివారి కృపా కటాకాక్షలు ఉంటాయని, కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్క భక్తునికి ఆలయ కమిటీ వారు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోటేశ్వరాచారి, కృష్ణమాచారి, డాక్టర్ లక్కోజు విష్ణు, యాలబాక వినోద్, కొండయ్య, భాస్కరాచారి, బెజ్జంకి కనకాచారి, సత్యనారాయణ చారి, గ్రామ విశ్వబ్రాహ్మణులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.






మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

# ఘనంగా ప్రారంభమైన వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

## స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించిన మల్లు నందిని

మధిరరూరల్, మే 17, (ప్రభాతవార్త):
మధిరలోని బంజారాకాలనీలో వేంచేసి ఉన్న శ్రీలక్ష్మీ పద్మావతి సమేత వేంకటేశ్వరస్వామి వారి





15వ వార్షికోత్సవాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. స్వామివారికి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని పట్టువస్త్రాలు సమర్పించారు. ఆతర్వాత స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మధిర మునిసిపల్ వైస్‌చైర్‌పర్సన్ శీలం విద్యాలత వెంకటరెడ్డి, కౌన్సిలర్లు మల్లాది వాసు, సవిత, ఏఎంసీ మాజీ చైర్మన్ రంగా హన్మంతరావు, కాంగ్రెస్ నాయకులు పాటిబండ్ల సత్యంబాబు, రంగా శ్రీనివాసరావు, రజిని, దారా బాలరాజు, తూమాటి నవీన్‌రెడ్డి, ఆదిమూలం శ్రీనివాసరావు బాదావత్ వెంకటరమణ



పాల్గొన్నారు.

# ఆరు జనరల్ బోగీలను కేటాయించాలి

మధిరరూరల్, మే 17, (ప్రభాతవార్త):
దేశవ్యాప్తంగా తిరుగుతున్న ఎక్స్‌ప్రెస్, సూపర్‌ఫాస్ట్, స్పెషల్ ట్రైన్లలో ప్రతి రైలుకు ఆరు జనరల్ బోగీలను కేటాయించాలని కోరుతూ శుక్రవారం సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో ఖమ్మం స్టేషన్ సూపరింటెండెంట్‌కు ఒక వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ నాయకులు మాట్లాడుతూ జనరల్ బోగీలు లేకపోవడం వల్ల విద్యార్థులు, ఉద్యోగులు, చిరువ్యాపారులు, కూలీలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. వాస్తవానికి ప్రతి రైలు నందు ముందు రెండు, వెనుక రెండు జనరల్ బోగీలతోపాటు ఒక ఎస్ఎల్ఆర్ బోగి ఉండాలి కానీ రైల్వే అధికారుల నిర్లక్ష్యం కారణంగా అది ముందు ఒకటి, వెనుక ఒకటి జనరల్ బోగీలుగా మారిందన్నారు. రైల్వేశాఖకు ఆదాయం వస్తున్నప్పటికీ జనరల్ బోగీలు పెంచకపోవడం



దురదృష్టకరమన్నారు. సీనియర్ సిటిజన్స్‌కు కరోనా సమయంలో తొలగించిన పలు రాయితీలను కూడా ఇంతవరకు పునరుద్ధరించలేదని, వెంటనే వాటిని పునరుద్ధరించేలా ఏర్పాట్లు చేయాలని రైల్వే అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తాటి వెంకటేశ్వర్లు, పోటు కళావతి, తోట రామాంజనేయులు, మేకల శ్రీనివాసరావు, రావి శివరామకృష్ణ, జిల్లా సమితి సభ్యులు గాదె లక్ష్మీనారాయణ, ఇటికాల రామకృష్ణ, తాటి నిర్మల, నంబూరి శంకర్రావ్, మేకల రవి, మధిర మండల కార్యవర్గ సభ్యుడు అన్నవరపు సత్యనారాయణ పాల్గొన్నారు.

## అధిక రక్తపోటుపై అవగాహన కలిగి ఉండాలి

మధిరరూరల్, మే 17, (ప్రభాతవార్త):
ప్రతి ఒక్కరూ అధిక రక్తపోటు పట్ల అవగాహన కలిగి ఉండాలని మాటూరుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సీహెచ్.వీరబాబు సూచించారు. ప్రపంచ రక్తపోటు దినోత్సవం సందర్భంగా శుక్రవారం వెంకటాపురం, మాటూరు గ్రామాల్లో వైద్యశిబిరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ 30సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరూ బీపీని చెక్ చేసుకోవాలన్నారు. వైద్యులు సూచించిన ప్రకారం మందులు వేసుకోవాలని సూచించారు. మన శరీరంలో కాంప్లికేషన్స్ వచ్చేవరకు మనకే బీపీ ఉన్నట్లు కూడా తెలియదన్నారు. బీపీ అదుపులో ఉండకపోతే గుండెజబ్బులు, బ్రెయిన్ స్ట్రోక్, కిడ్నీ జబ్బులు వచ్చే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రజలంతా



సమతుల్య ఆహారం అంటే సోడియం తక్కువగా, పొటాషియం ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. ప్రతిరోజూ వ్యాయామం చేయాలన్నారు. పొగాకు ఉత్పత్తులు, మద్యపానానికి దూరంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది శరత్‌బాబు, భాస్కర్‌రావు, ప్రదీప్, సుజాత, ఝాన్సీ, సత్యవాణి, ఆశాకార్యకర్తలు కనకదుర్గ, సృజనకుమారి పాల్గొన్నారు.

# ఛలో బస్సు భవన్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

భద్రాచలంక్రైం, (ప్రభాతవార్త) :
టీఎస్ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు భద్రాచలం డిపో కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 21న హైద్రాబాద్‌లో జరిగే ఛలో బస్సు భవన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కార్మికులకు యూనియన్ సభ్యులు కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఖమ్మం రీజియన్ నాయకులు మాచర్ల సుందరం, భద్రాచలం డిపో కార్యదర్శి బర్ల రమణారావు మాట్లాడుతూ .. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియ గత ప్రభుత్వం 90 శాతం పూర్తి చేసిందని, మిగిలిపోయిన పది శాతం ప్రక్రియను నూతన ప్రభుత్వం పూర్తి చేసి వెంటనే అపాయిట్మెంట్ తేదీని ప్రకటించాలని డిమాండ్



చేశారు. 2013 ఆర్పీఎస్‌కు సంబంధించిన బాండ్ డబ్బులు 50 శాతం బకాయిలను కేవలం డ్రైవర్ ఉద్యోగులకు మాత్రమే చెల్లించారని, మిగతా కేటగిరిలకు సంబంధించిన ఉద్యోగులందరికి వెంటనే చెల్లించాలని, రాజ్యాంగం కల్పించిన ట్రేడ్ యూనియన్ హక్కులను కాపాడటంతో పాటు ఆర్టీసీలో యూనియన్లను వెంటనే అనుమతించాలని తదితర డిమాండ్లతో ఈ కార్యక్రమం తలపెట్టడం జరిగిందన్నారు. ఛలో బస్సు భవన్ హైద్రాబాద్ కార్యక్రమానికి భద్రాచలం డిపో నుంచి యూనియన్‌లకు అతీతంగా కార్మిక వర్గం తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎం.వెంకన్న, కే.రాజేష్, ఈ.ఎన్.కుమార్, ఆర్.ఎన్.భూషణం, తదితరులు పాల్గొన్నారు.

## రాయలకు నివాళులర్పించిన డాక్టర్ రామనాథం



మధిరరూరల్, మే 17, (ప్రభాతవార్త):
అనారోగ్యంతో మృతిచెందిన డీసీఎంఎస్ మాజీ చైర్మన్ రాయల వెంకటశేషగిరిరావుకు ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం నివాళులర్పించారు. శుక్రవారం తల్లాడ మండలం మిట్టపల్లి గ్రామంలో రాయల చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. కుటుంబసభ్యులను పరామర్శించి సానుభూతి, సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో తల్లాడ, కల్లూరు మండల టీడీపీ అధ్యక్షులు కూచిపూడి వెంకటేశ్వర్లు, చిట్టిబాబు పాల్గొన్నారు.

## లంచ్‌విత్ రేవంత్‌రెడ్డి కార్యక్రమంలో జహంగీర్

మధిరరూరల్, మే 17, (ప్రభాతవార్త):



హైదరాబాద్‌లోని దస్పల్లా హోటల్‌లో గురువారం ఖమ్మంజిల్లా స్థాయి సోషల్‌మీడియా కోఆర్డినేటర్స్‌తో సీఎం రేవంత్‌రెడ్డి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మధిర పట్టణ కాంగ్రెస్ నాయకుడు షేక్.జహంగీర్‌తోపాటు పలువురు సోషల్ మీడియా కోఆర్డినేటర్స్ రేవంత్‌రెడ్డితో కలిసి లంచ్ చేశారు. అనంతరం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని మీతో గర్వంగా చెప్పుతున్నానని తెలిపారు. ప్రజాపాలనలో సోషల్‌మీడియా కోఆర్డినేటర్స్ ముందు వరుసలో ఉండి అందరికి సంక్షేమ ఫలాలు అందేవిధంగా కృషిచేయాలని పిలుపునిచ్చారు.

## అక్రమంగా నిర్మించిన ప్రహరీగోడ తొలగింపు

ముదిగొండ, మే 17, (ప్రభాతవార్త)
మండల కేంద్రంలో కందికొండ శ్రావణ్ అక్రమంగా కంపోండ్‌వాల్ నిర్మాణం చేపట్టారని శుక్రవారం జిల్లా పంచాయతీ అధికారి కల్పన ఆదేశాల మేరకు అక్రమంగా నిర్మాణం చేపట్టిన కంపోండ్ వాల్‌ను తొలగించారని పంచాయతీ కార్యదర్శి రాజేంద్రప్రసాద్ తెలిపారు. నిర్మాణం చేపట్టేముందు అనుమతులు తప్పకుండా పొందాలన్నారు. ఇరువైపుల గేట్లను అమర్చిన వాటిని తొలగించారన్నారు.

## మృతురాలి కుటుంబానికి పరామర్శ

నెక్కొండ, మే 17, (ప్రభాతవార్త)
మండలంలోని గుండ్ర పల్లి గ్రామానికి చెందిన బోళ్ల చంద్రమౌళి తల్లి బోళ్ల ఎల్లమ్మ దశదిన కర్మ సందర్భంగా సొసైటి చైర్మన్ మారం రాము వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మృతిపట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు లాయర్ కొమ్ము రమేష్, తాటిపెల్లి శివకుమార్, ఈదునూరి వెంకన్న, జీ.తిరుపతి, ముద్దం శ్రీను, కొంకల యాకయ్య, బీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు బొడ్డుపల్లి రాజు, ఈదునూరి శ్రీనాథ్, గంధ్రకోటి నరేందర్, మార్క వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాలల చట్టాల పరిరక్షణకు ప్రత్యేక దృష్టిని సారించాలి : కలెక్టర్ ప్రియాంక ఆల



కొత్తగూడెం కలెక్టరేట్, మే17 - (ప్రభాతవార్త):
బాలల హక్కులు, వారి సంరక్షణ పట్ల ప్రత్యేక దృష్టిని సారించాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మహిళా, శిశు, వికలాంగులు, వయోవృద్ధులు, సంక్షేమశాఖ ఆధ్వర్యంలో డిస్ట్రిక్ చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతు బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, చిన్నారుల సంరక్షణ, చట్టాల అమలుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలన్నారుముఖ్య కూడళ్లలో చిన్నారులతో బిక్షాటన చేస్తున్న వారికి కౌన్సిలింగ్ చేయాలన్నారు. సంరక్షణ కేంద్రాల ద్వారా బాలల రక్షణ, భద్రత, ప్రయోజకత్వానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. ఓపెన్ షెల్టర్స్‌లో ఆశ్రయం పొందుతున్న వీధి బాలల వివరాలను సేకరించి వారి తల్లిదండ్రులు, సంరక్షకులకు అప్పగించాలన్నారు. అనాథల సంరక్షణకు పూర్తిస్థాయి చర్యలు తీసుకోవాలన్నారు. చైల్డ్ వెల్ఫేర్ కమిటీ బాలల గృహాలను తరచుగా పర్యవేక్షించి వారి బాగోగులను పరిశీలించాలన్నారు. బాలల చట్టాల్లో పొందుపరిచిన మేరకు అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. బాల్యవివాహాలు, బాల కార్మికుల వ్యవస్థలపై కఠినంగా వ్యవహరించాలని సూచించారు. ఈ సమావేశంలో డీఆర్డీవో విద్యాచందన, సంక్షేమాధికారి విజేత, ఎస్సీ సంక్షేమాధికారి అనసూయ, బీసీ సంక్షేమాధికారి ఇందిరా, మైనార్టీ సంక్షేమాధికారి సంజీవరావు, అసిస్టెంట్ లేబర్ అధికారి షర్ఫుద్దీన్, సంక్షేమ సమితి సభ్యులు, పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

**- 24 నుంచి జూన్ 3వ తేదీ వరకు పరీక్షలు**

**- జిల్లాలో 23 పరీక్షా కేంద్రాలు**

**- ఉదయం మొదటి సంవత్సరం, మధ్యాహ్నం ద్వితీయ సంవత్సరం పరీక్షలు - సూచనలు చేసిన అదనపు కలెక్టర్ వేణుగోపాల్**

కొత్తగూడెం ఎడ్యుకేషన్, మే 17 - (ప్రభాతవార్త):
ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణకు పకడ్బందీగా





ఏర్పాట్లు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్ ఆదేశించారు. పరీక్షల నిర్వహణపై శుక్రవారం ఐడీవోసీ సమావేశ మందిరంలో కలెక్టర్ ఛాంబర్‌లో సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ నెల 24వ తేదీ నుంచి జూన్ 3వ తేదీ వరకు పరీక్షలు జరుగుతాయని, విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.

కొత్తగూడెం జిల్లాలో 23 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు అవుతాయని, నిర్ణీత తేదీల్లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ప్రథమ సంవత్సరం, మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు ద్వితీయ సంవత్సరం పరీక్షలు జరుగుతాయన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థులు ముందుగానే చేరుకోవాలని ఆయన సూచించారు. పరీక్షా కేంద్రాల్లోకి సెల్ఫోన్లు, స్మార్ట్ వాచ్‌లు తదితర ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతి లేదని ఆయన అన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని, విద్యార్థులకు తాగునీరు అందుబాటులో ఉంచాలని, విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని ఆదేశించారు.

ప్రథమ సంవత్సరం పరీక్షలకు 5408 మంది, ద్వితీయ సంవత్సరం పరీక్షలకు 2726 మంది విద్యార్థులు హాజరుకానున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి సులోచనారాణి, జిల్లా వైద్యశాఖాధికారి శిరీష, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## సింగరేణిలో ఎక్స్‌టర్నల్ అభ్యర్థులకు ఎక్కువ పోస్టులు కేటాయించాలని వినతి

కొత్తగూడెం టౌన్, మే 17 - (ప్రభాతవార్త):



సింగరేణిలో ఎక్స్‌టర్నల్ అభ్యర్థులకు ఎక్కువ పోస్టులు కేటాయించాలని ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్యను తెలంగాణ ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోట శివశంకర్ కోరారు. వినతి పత్రాన్ని అందించారు. సింగరేణిలో ఉద్యోగ నోటిఫికేషన్లు హైకోర్టు తీర్పు ప్రకారం 33 శాతం ఇంటర్నల్ అభ్యర్థులకు ఉద్యోగాలు కేటాయిస్తే 66 శాతం ఎక్స్‌టర్నల్ అభ్యర్థులకు ఉద్యోగాలు కేటాయించాలని కానీ గతంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సింగరేణిలో ఉద్యోగాలు ఇవ్వకుండా పది సంవత్సరాలు నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడిందని, కాంగ్రెస్ ప్రభుత్వంలో నిరుద్యోగులకు న్యాయం చేయాలని ఎమ్మెల్యే కోరం కనకయ్యను కలిసి కోరారు. నిరుద్యోగులకు న్యాయం చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారని అన్నారు.

## ఘనంగా వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన మహోత్సవం



చండ్రుగొండ, మే 17 - (ప్రభాతవార్త):
శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి 331వ ఆరాధన మహోత్సవం అయ్యన్నపాలెం త్రిమూర్తులు ఆలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూజారులు కృష్ణమాచారి, రామలింగేశ్వర చారి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు హాజరై పూజల్లో పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు సోము కృష్ణమాచారి, వారాది రామాచారి, వెంకటాచారి, రవీందర్‌రెడ్డి, నున్న వెంకటేశ్వర్లు, కిరణ్ శ్రీనివాసరెడ్డి, అయ్యన్నపాలెం భక్త బృందం పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బరిలో ఉంటాం



చండ్రుగొండ, మే 17 - (ప్రభాతవార్త):
స్థానిక సంస్థలు ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు బరిలో ఉంటారని ఆ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి కట్రం స్వామి వెల్లడించారు. అయ్యన్నపాలెం గ్రామంలో శుక్రవారం జరిగిన ఆ పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో మాట్లాడుతూ గ్రామాల్లో పార్టీ పూర్వ వైభవం కోసం కార్య కర్తలు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో వారాది సత్యనారాయణ, చావలమడుగు వెంకటేశ్వర్లు, కొడుమూరి సత్యనారాయణ, బేతి సోమయ్య, జంగా శ్రీనివాసరెడ్డి, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

చుంచుపల్లి, మే 17 - (ప్రభాతవార్త):
సబ్ స్టేషన్‌లో మరమ్మతుల దృష్ట్యా శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ఏడీఈ హేమచంద్రబాబు ఒక ప్రకటనలో తెలిపారు. చుంచుపల్లి సబ్ స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా విద్యానగర్2, బాబూక్యాంప్, రామాంజనేయ కాలనీ, వెంకటేశ్వర కాలనీ, వికలాంగుల కాలనీ, శేషగిరినగర్, ఇండస్ట్రియల్ ఏరియా, సారయ్య కాలనీ, రాంనగర్ పరిసర ప్రాంతాల్లోని విద్యుత్ సరఫరా నిలిపివేయబడతాయని, వినియోగదారులు సహకరించాలని కోరారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

కొత్తగూడెం అర్బన్, మే 17 - (ప్రభాతవార్త):
ఈ నెల 18వ తేదీ శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ఏడీఏ హేమచంద్రబాబు ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్‌లైన్ల మరమ్మతుల నిమిత్తం విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని, బర్మాక్యాంప్, రామాటాకీస్ ఏరియా, బర్లిపిట్, సన్యాసిబస్తీ, మధురబస్తీ, బస్టాండ్ ఏరియా, ఏపవర్ హౌస్ బస్తీ, ప్యూన్ బస్తీ, గంగాహుస్సేన్ బస్తీ, ఎస్‌సీబీ నగర్, గరిమెళ్లపాడు, రైటర్‌బస్తీ గొల్లగూడెంలో విద్యుత్‌కు అంతరాయం ఉంటుందని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

## హమాలీలకు భోజనం, టవల్స్ అందజేత



కొత్తగూడెం అర్బన్, మే 17 - (ప్రభాతవార్త):
లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ మార్కెటింగ్ చైర్మన్, ప్రముఖ సామాజిక సేవకుడు, వాసవీ క్లబ్ మాజీ అధ్యక్షుడు, వ్యాపారవేత్త పల్లపోతు శ్రీనివాస్ జన్మదినం సందర్భంగా జ్యోతి అనాథ వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పండ్లు పంపిణీ చేశారు. పెద్దబజార్ హమాలీలకు, గుమస్తాలకు భోజనం, టవల్స్ 200 మందికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కంభంపాటి దుర్గాప్రసాద్, లగడపాటి రమేష్‌చంద్, ప్రేంసాయి, ప్రవీణ్, శశి, ముక్తేశ్వరరావు, రాము, మధు, హమాలీ సంఘం ప్రతినిధులు శ్రీనివాస్‌రెడ్డి, రాజు పాల్గొన్నారు.

## ఎన్నికలు ముగిశాయి.. కార్మికుల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం దృష్టి పెట్టాలి




కొత్తగూడెం టౌన్, మే 17 - (ప్రభాతవార్త):
రాష్ట్రంలో పార్లమెంట్ ఎన్నికలు ముగిసినందున రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని కార్మికుల సమస్యలపై దృష్టి సారించాలని సీఐటీయూ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి బి.మధు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సీఐటీయూ జిల్లా కార్యాలయంలో ఆఫీస్ బేరర్ల సమావేశం నిర్వహించారు. బ్రహ్మాచారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో అనేక రంగాల్లో కార్మికులు నెలల తరబడి వేతనాలు రాక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మధ్యాహ్న భోజన పథకం కార్మికులు పెండింగ్ బిల్లులు పారితోషికాలు నెలల తరబడి పెండింగ్‌లో ఉన్నాయని, గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో హాస్టల్స్‌లో పనిచేస్తున్న అవుట్ సోర్సింగ్ కార్మికులకు 12 నెలల వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయని, ఐకేపీ వీవోఏలు, ఆశా వర్కర్లు, పంచాయతీ కార్మికుల, కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ కార్మికులు ఇలా అనేక విభాగాల్లో ప్రభుత్వ స్కీముల్లో పనిచేస్తున్న కార్మికుల వేతనాలు బకాయిలను వెంటనే చెల్లించాలని కోరారు. కనీస వేతనం రూ.18 వేలు ఇవ్వాలని కోరారు. ఈసమావేశంలో పద్మ, అర్జున్, గద్దల శ్రీను, నభీ, దొడ్డ రవి, వీరన్న, సత్య తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రకు ఘన సన్మానం



మణుగూరు, ప్రభాతవార్త, మే 17 :
రాజ్యసభ సభ్యులు వద్ది రాజు రవిచంద్ర శుక్రవారం మణుగూరుకు విచ్చేయడంతో పినపాక మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆధ్వర్యంలో నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం మణుగూరు బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఎంపీ వద్దిరాజు రవిచంద్రను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టభద్రుల బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్‌రెడ్డి, మణుగూరు జెడ్పీటీసీ పోశం నర్సింహారావు, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, కొలేటి భవానీశంకర్, పోడెం నరేంద్రకుమార్, బీఆర్ఎస్ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు ముత్యం బాబు, అడపా అప్పారావు, వట్టం రాంబాబు, యాదగిరిగౌడ్, కుంట లక్ష్మణ్, నాగెల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## 51 మంది జంటలకు సామూహిక కల్యాణం



లక్ష్మీదేవిపల్లి, మే 17 - ప్రభాతవార్త:
మండలంలోని హేమచంద్రాపురంలో ఉన్న శ్రీవాల్మీకి వెంకటేశ్వరస్వామి లక్ష్మీభూదేవి ఉభయనాంచారుల కల్యాణ మహోత్సవం సందర్భంగా 51 మంది జంటలకు సామూహిక వివాహ వేడుకను నిర్వహించారు. కొత్తగూడెం వికాస తరంగిణి సౌజన్యంతో కొండపల్లి



సాయిగోపాల్, సుజాత దంపతుల ఆధ్వర్యంలో గత 18 సంవత్సరాలుగా సామూహిక కల్యాణం జరిపిస్తున్నారు. ఈ కల్యాణంలో పాల్గొనే జంటలకు అన్ని రకాల సామాగ్రిని అందజేసి వారే దగ్గరుండి వివాహం జరిపించడంతో పాటు వారి వివాహం జరిగినట్లు ధృవీకరణ పత్రాన్ని కూడా అందజేస్తుంటారు. తమకు అధికారులు, అనధికారులు, వ్యాపారస్తులు అందరూ సహకరిస్తున్నారని, 51 మంది జంటలకు కల్యాణం జరిపించామని, జిల్లా నుంచే కాకుండా ఇతర జిల్లాల నుంచి కూడా జంటలు వచ్చి వివాహ వేడుకలో పాల్గొంటున్నారని నిర్వాహకులు తెలిపారు.



## నేడు జెడ్పీ సర్వసభ్య సమావేశం

కొత్తగూడెం, మే 17 - ప్రభాతవార్త:
జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని జెడ్పీ సమావేశ మందిరంలో శనివారం ఉదయం 10.30 గంటలకు నిర్వహించనున్నట్లు జెడ్పీ సీఈవో ప్రసూనరాణి ఒక ప్రకటనలో తెలిపారు. జెడ్పీటీసీలు, కో ఆప్షన్ సభ్యులు, ఎంపీపీలు, శాశ్వత ఆహ్వానితులు, జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని కోరారు.

## బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకం కింద దరఖాస్తుల ఆహ్వానం

కొత్తగూడెం ఎడ్యుకేషన్, మే 17 - ప్రభాతవార్త:
2024-25 విద్యా సంవత్సరంలో బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకం కింద రెసిడెన్షియల్ 5వ తరగతిలో 69 సీట్లు, నాన్ రెసిడెన్షియల్ (డేస్కాలర్) 1వ తరగతిలో (66 సీట్లు) ప్రవేశమును పొందేందుకు గాను జిల్లాలో 135 సీట్లు షెడ్యూల్డ్ కులములు విద్యార్థులకు ప్రభుత్వం వారిచే మంజూరు చేయడం జరిగింది. సెయింట్ జోసెఫ్ హైస్కూల్ రుద్రంపూర్‌లో 22 సీట్లు, స్వర్ణభారతి హైస్కూల్‌లో 22 సీట్లు, లిటిల్ ఫ్లవర్ స్కూల్ భద్రాచలంలో 22 సీట్లు (1వ తరగతిలో), 69 సీట్లు (5వ తరగతిలో) ప్రవేశాలకు అర్హత ఉన్న విద్యార్థులు ధరఖాస్తులు చేసుకోవాలని అధికారులు కోరారు.

## సింగరేణి వైద్య శిబిరం



మణుగూరు, ప్రభాతవార్త, మే 17 :
సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా వైద్య ఆరోగ్య విభాగం, సింగరేణి సేవా సమితి సంయుక్త ఆధ్వర్యంలో మండలంలోని చినరావిగూడెం గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ రమణ ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది సౌందర్యవతి, శ్రీకాంత్, పవన్‌కుమార్, గ్రామస్తులు చిన్నరాజు తదితరులు పాల్గొన్నారు.

## రేగా విష్ణు ట్రస్టు ఆర్థిక సహాయం



మణుగూరు, ప్రభాతవార్త, మే 17 :
మణుగూరు మండలం గన్నెబోయిన గుంపు గ్రామానికి చెందిన మట్టా వెంకటేశ్వర్లు కుమారుడు ఇటీవల ఇంకుడుగుంతలో పడి మరణించగా వారి కుటుంబానికి పినపాక మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆధ్వర్యంలో రేగా విష్ణు ట్రస్టు ద్వారా రూ.50 వేలు ఆర్థిక సహాయం నగదు చెక్కు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ట్రస్టు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుడిని పరామర్శించిన తూము

లక్ష్మీదేవిపల్లి, మే 17 - ప్రభాతవార్త:



మండలంలోని చాకతొండ పంచాయతీ కాంగ్రెస్ నాయకుడు రావు కిరణ్ తండ్రి రావు రమేష్ పాము కాటుకు గురై ఆస్పత్రిలో చికిత్స పొంది క్షేమంగా ఇంటికి తిరిగి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన స్వగృహంలో జిల్లా కాంగ్రెస్ నాయకుడు తూము చౌదరి పరామర్శించారు. యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట పెద్దబాబు, మాజీ సర్పంచ్‌లు బదావత్ అనూష, పూనెం సంధ్య, కొండపెల్లి వీరయ్య, దయ్యాల సమ్మయ్య, కడియాల సత్యనారాయణ, చింత రమేష్, కాలవ క్రాంతి, ఉబ్బని రాజు, తుంపిరి జ్ఞాన ముత్యం, మౌలాలి, బోయినపల్లి నాగేశ్వరరావులు పాల్గొన్నారు.




### పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మిదేవిపల్లి, చంద్రుగొండ

## ఘనంగా పోతులూరి వీరబ్రహ్మేంద్రదసేశ్వామి 331వ ఆరాధన గురు పూజ మహోత్సవాలు



పాల్వంచ టౌన్, మే 17 - ప్రభాతవార్త:
పాల్వంచ మండలం లక్ష్మీదేవిపల్లి గ్రామంలో ఉన్న శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో స్వామివా వారి సజీవ సమాధి 331 సంవత్సరాలు అయిన సందర్భంగా నిర్వహించిన వివిధ ఆరాధన గురు పూజా మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. దేవాలయం పూజారి పెద్దోజు నాగాచార్యులు ఆధ్వర్యంలో శుక్రవారం తెల్లవారు జాము నుంచి పూజలు చేశారు. స్వామివారికి సుప్రభాతసేవ, ఉత్సవమూర్తులకు అభిషేకాలు, గణపతి పూజ, మండపారాధన, కలశపూజ, మూల మంత్రములచే హోమం లాంటి పూజలు నిర్వహించారు. భక్తులకు అన్నప్రసాద వితరణ జరిపారు. ఈ ప్రత్యేక పూజల్లో డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, నాయకులు కొండం వెంకన్న, బండారు సత్యనారాయణ, వైకుంతనాథ్, ధనుమూరి వీరాచారి, చింతోజు బ్రహ్మేరావు, దామోదర్‌రావు, శ్రీపాద సత్యనారాయణ, రాఘవాచారి, వజ్జల రాము తదితరులు పాల్గొన్నారు.

## రైతుబందు పైకాన్ని మినహాయించుకుంటే సహించేది లేదు

### - డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల



పాల్వంచ టౌన్, మే 17 - ప్రభాతవార్త:
బ్యాంకు అధికారులు పాత బాకీల కింద రైతుబందు పథకం ద్వారా మంజూరు అయిన పైకాన్ని రైతుల వద్ద నుంచి వసూలు చేస్తే సహించేది లేదని డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ మండల పరిధిలోని బిక్కుతండా, కుమ్మరిగూడెంకు చెందిన రైతులు పాల్వంచ పట్టణంలోని యూనియన్ బ్యాంకు ద్వారా రుణాలు తీసుకున్నారు. ఇటీవల ప్రభుత్వం రైతు బందు పథకం కింద పైకాన్ని రైతుల ఖాతాల్లో జమ చేశారు. ఆ పైకాన్ని బ్యాంకు అధికారులు అప్పు కింద మినహాయిస్తున్న విషయాన్ని రైతులు కొత్వాల దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే స్పందించిన ఆయన నేరుగా బ్యాంకుకు వెళ్లి యూనియన్ బ్యాంకు మేనేజర్ నాగ శ్రీకాంత్, సిబ్బందితో చర్చించారు. ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను రైతులకు అందిస్తుందని, అట్టి పైకాన్ని బ్యాంకు అధికారులు పాత అప్పు కింద జమ చేసుకుంటే ఊరుకోమన్నారు. త్వరలో ప్రకటించనున్న రైతు రుణమాఫీ పైకంతో వారి అపనఉపలు పూర్తి స్థాయిలో తీరుతుందని అన్నారు. ఈ కార్యక్రమండలో మండల కాంగ్రెస్ అద్యక్షుడు వెంకన్న, బాలినేని నాగేశ్వరరావు, ఎలికా సత్యనారాయణ, వజ్జల రాము, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

# రబీలో గణనీయంగా తగ్గిన

# ధాన్యం దిగుబడులు

**అశ్వాపురం, ,ప్రభాతవార్త :** ఖరీఫ్ సాగులో కన్నా రబీ సాగులో ధాన్యం అధికంగా పండుతాయనేది జగమెరిగిన సత్యం.ఖరీఫ్‌లో వర్షాలు పడుతుండటంతో పొలాలు ఆరాలని, తెగుళ్ళ బారినుండి రక్షించుకోవడానికి రైతులు పొలాలలోని నీరును వెళ్ళ దీస్తుంటారు.అదే రబీ సమయంలో వర్షాలు పడవు క్రమం తప్పకుండా ఆరు తడి పెడుతుండటంతో పైరు ఎదిగి దిగుబడులు పెరుగుతాయి.కౌలు రైతులు కూడా రబీ సాగుకే మక్కువ కనబరుస్తారు.అలాంటిది ఈ సంవత్సరం తుమ్మలచెరువు ఆయకట్టు కింద రబీ సాగుచేసిన రైతులు,కౌలురైతులు మాత్రం నష్టాలొచ్చాయని, పెట్టుబడు లొచ్చాయని, దానికి దానికి సరిపోయిందని శ్రమ వృధా అయిందని పేర్కొంటున్నారు.

**గత యేడాదితో పోలిస్తే సగానికి సగం తగ్గిన వైనం**

**చింట్లు రకం విత్తనాలు కొంప ముంచాయంటున్న అన్నదాతలు**

మండలంలో అతిపెద్ద సాగునీటి వనరైన కాకతీయుల కాలంనాటి తుమ్మల చెరువు ఆయకట్టు కింద ఖరీఫ్‌లో 10వేల ఎకరాలలో రైతులు వరి సాగుచేస్తారు. ఖరీఫ్ పూర్తయ్యాక చెరువులోవున్న నీటినిబట్టి ఆయకట్టు కమిటిసభ్యులు యాసంగి సాగుకు వంతులవారీగా కుందారం చదలవాడ ఊరవాయకాలువకు నీటిని విడుదల చేస్తారు. ఈ సంవత్సరం యాసంగి సాగుకు ఊరవాయకాలువకు అవకాశమిచ్చారు.రబీలో మొండి కుంట మల్లెలమడుగు రామచంద్రాపురం నెల్లిపాకబంజర గ్రామాల రైతులు రెండువేల ఎకరాలలో సాగుకు సన్నద్ధ మయ్యారు. రబీ సాగుచేసే రైతులు సన్నధాన్యం విత్తాలని వ్యవసాయా ధికారులు చెప్పడంతో రైతులు సన్న ధాన్యం విత్తనాలు చింట్లు వైపు మొగ్గారు. వాటిలో కావేరి చింట్లు పేరుగాంచినవని చెప్పడంతో 30కేజీల విత్తనాలు మొదట్లో 700రూపాయలకు అమ్మిన ప్రైవేటు వ్యాపారస్తులు చివరిదశలో 1100 రూపాయలకు విక్రయించారు. ఎప్పుడూ సాగుచేసే విధంగానే రైతులు వరినాట్లు వేశారు.ఏ వరి అయినా ఈనే సమయంలో సాధారణంగా వారంరోజుల్లో కంకి మొత్తం బయటకొస్తుంది.అలాంటిది చింట్లలో కల్తీ విత్తనాల వల్ల కొంతమంది రైతులపోలాల్లో పైరు ఈనేదశలో ఇరవైరోజుల వరకు కంకి పూర్తిగా బయటకు రాలేదు.పైరు ఈనేదశలోనే రైతులకు పెట్టుబడులు వస్తాయో రావోననే అనుమానాలు మొదలయ్యాయి.తీరా వరికోతలు మొదలయ్యాక చూస్తే కౌలురైతుల కంట కన్నీరే మిగిలాయి.సాధారణంగా ఏ వరిపైరు నాటినా ఎకరానికి 40కిలోల బస్తాలు కనిష్టంగా 45బస్తాలు,గరిష్టంగా 55బస్తాలవరకు దిగుబడులు వస్తాయి.ప్రస్తుత రబీలో మాత్రం ఎకరానికి 20బస్తాలు పండించినవారే గొప్పరైతులుగా పేర్కొంటున్నారు.

**దిగుబడులు గణనీయంగా తగ్గాయి : కోడి గంగన్న,కౌలురైతు మల్లెలమడుగు**



గతసంవత్సరం రబీలో స్వంత ట్రాక్టరుతో 40 ఎకరాలు సాగు చేస్తే ఆశా జనకంగా అనిపిస్తే, ఈ సంవత్సరం అంతే మొత్తంలో రబీ సాగుచేశాను. విత్తనాల లోపం వల్ల పైరు దశలు దశలుగా ఈనుతూ దిగుబడులు గణనీయంగా తగ్గాయి. చేయాల్సినంత చాకిరిచేసినా ఎకరానికి 16బస్తాలు మించి దిగుబడి రాలేదు.అన్నీ లెక్కలేస్తే ఎకరానికి పదివేల రూపాయల వరకు నష్టం వాటిల్లింది.సన్నధాన్యం విత్తాలనే ప్రభుత్వ ఆదేశాలను ఉపసంహరించుకొని,భూములకు అనుకూ లంగా రైతులు పండించే దొడ్డురకం ధాన్యాన్నైనా ప్రభుత్వం మద్దతుధరకు కొనుగోలు చేయాలని కోరుకుంటున్నాను.

**విత్తనాలలోపం విపరీతమైన ఎండలకు ఈనిన వరికంకిలో సగానికి సగం తాలు : వేల్పుల వెంకన్న.రైతు మల్లెలమడుగు**



ఆదినుండి వ్యవసాయమే మా కుటుంబ జీవనాధారం.నేను నా స్వంతపొలం 6 ఎకరాలతో పాటు 29ఎకరాలు కౌలుకు తీసుకొని చింట్లు వరి విత్తనం నాటాను.విత్తనాలలోపం విపరీతమైన ఎండలకు ఈనిన వరికంకిలో సగానికి సగం తాలు కావడంతో దిగుబడులు తగ్గాయి.గత 30సంవత్సరాల సాగుబడిలో రైతులకు ఇంతనష్టం ఎప్పుడు వాటిల్లలేదు.విత్తన సంస్థలపై ప్రభుత్వం దృష్టి సారించి కల్తీవిత్తనాలను అరికట్టాలి.ఈ సంవత్సరం ఆయకట్టుకింద రబీసాగు చేసిన ఏ ఒక్కరైతుకు పైసా మిగల్లేదు సంతోషంగా లేదు.



# రేపే సత్తెనపల్లి రామకృష్ణ భవనం ప్రారంభోత్సవం





**కేరళ మాజీ ఆరోగ్యశాఖ మంత్రి శైలజా టీచర్, సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం రాక**

**రెడ్ షర్ట్ వాలంటీర్లతో కవాతు - ప్రదర్శన**

**విలేకర్ల సమావేశంలో సిపియం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు**

**ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త:** ఖమ్మం ఖానాపురంహావేలి ప్రాంత అభివృద్ధిలో సిపిఐ(ఎం) కీలక భూమిక పోషించిందని ఆ పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఖమ్మం కార్పొరేషన్‌లో విలీనానికి ముందు దాదాపు 20ఏళ్లపాటు హావేలి సర్పంచ్, ఎంపీటీసీ పాలన బాధ్యతలను నిర్వహించిన సిపిఐ(ఎం) హయంలో ఆ ప్రాంత ప్రగతి పథంలో నడిచిందన్నారు. అటువంటి సిపిఐ(ఎం) హావేలి కమిటి ఆధ్వర్యంలో ఆ ప్రాంతానికి చెందిన పోరాట యోధుడు సత్తెనపల్లి రామకృష్ణ పేరుతో స్థానిక ఇందిరానగర్ సెంటర్లో నిర్మించిన సిపిఐ(ఎం) ఖానాపురంహావేలి కమిటి నూతన కార్యాలయాన్ని అదివారం ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. సుందరయ్య భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాగేశ్వరరావు మాట్లాడాతూ ఆదివారం సాయంత్రం 6గంటలకు ఈ భవనాన్ని కేరళ రాష్ట్రశాసనసభ్యులు ఆ రాష్ట్ర మాజీ ఆరోగ్యశాఖ మంత్రి సిపిఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యురాలు కేకే శైలజ టీచర్ ప్రారంభిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు హాజరవుతారని వివరించారు. ఆఫీస్ పక్కనే ఉన్న వినియోగదారుల ఫోరం స్థలంలో బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు.

**- సిపిఐ(ఎం) హాయంలో కార్పొరేషన్‌కు ధీటుగా హావేలి అభివృద్ధి -**

సిపిఐ(ఎం) హయంలో కార్పొరేషన్‌కు ధీటుగా ఖానాపురం హావేలి ప్రాంతం అభివృద్ధి చెందిందని తెలిపారు. పార్టీ ప్రస్తుత జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలుగా ఉన్న బుగ్గవీటి సరళ ఆనాడు సర్పంచ్‌గా ఆ ప్రాంత అభివృద్ధిని ముందుకు తీసుకువెళ్లారని చెప్పారు. సిపిఐ(ఎం) పోరాటాల ఫలితంగానే ఈ ప్రాంత పేదలకు ఇళ్ల స్థలాలు సమకూరాయని తెలిపారు. ఫ్లోరైడ్ రహిత మంచినీటి సరఫరా ప్రారంభమైందన్నారు. రస్తోగినగర్, వేణుగోపాల్‌నగర్‌లో పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ జరిగిందన్నారు. వైఎస్ఆర్‌నగర్ స్థలాలు కూడా నాడు సిపిఐ(ఎం) చేసిన పోరాట ఫలితంగానే సిద్ధించాయని పేర్కొన్నారు. ఖమ్మం నగరం తలమానికంగా హావేలి ప్రాంతం అభివృద్ధి చెందిందంటే దాంట్లో సిపిఎం పాత్ర ఎనలేనిదని పేర్కొన్నారు.

**- సన్నరకం వడ్లకే రూ.500బోనస్ సరికాదు-**

సన్నరకం ధాన్యానికే రూ.500బోనస్ ఇస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించడం సరికాదన్నారు. దాదాపు 80శాతం ధాన్యం దొడ్డు రకాలే ఉంటాయని అన్నారు. ఏ రకమైన ధాన్యమైనా బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు. వర్షానికి దెబ్బతిన్న ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని కోరారు. ఆదాయం పేరుతో రిజిస్ట్రేషన్ ఫీజుల పెంపు ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలన్నారు. సామాన్య ప్రజలపై భారం వేసే చర్యలు సరికాదన్నారు. సంపద సృష్టించి ప్రజలకు ఇస్తామన్న ఉప ముఖ్యమంత్రి భట్టి ఆ దిశగా చర్యలు తీసుకోవాలి తప్ప ప్రజలపై భారం వేసే దిశగా ఆలోచన చేయడం సరికాదని తెలిపారు.ఈ విలేకరుల సమావేశంలో సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటి సభ్యులు యర్రా శ్రీకాంత్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బుగ్గవీటి సరళ, వై.విక్రమ్, హావేలి కార్యదర్శి తిరుపతిరావు పాల్గొన్నారు.

# గురుకుల కళాశాలలో సీట్ల భర్తీకు కొనసాగుతున్న కౌన్సెలింగ్ ప్రక్రియ

**-ఐటిడిఏ పీవో ప్రతీక్‌జైన్**

**భద్రాచలం, ప్రభాతవార్త :**



2024 -2025 విద్యా సంవత్సరానికి గాను భద్రాద్రికొత్తగూడెం, ఖమ్మం జిల్లాలోని గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరంలో (జూనియర్ ఇంటర్) నందు ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, హెచ్ఈసీ, ఎంఈసీ, వొకేషనల్ గ్రూపల్‌లలో అడ్మిషన్‌లు భర్తీ చేయడం కొరకు కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్‌జైన్ శుక్రవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ఈ నెల 23న బాలికలకు టీటీడబ్ల్యూయూఆర్‌జేసీ (బాలికలు) కళాశాల భద్రాచలం నందు, 25వ తేదీన బాలురకు టీటీడబ్ల్యూఆర్‌జెసి (బాలికలు) కళాశాల కిన్నెరసాని నందు కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఆసక్తి గల విద్యార్థిని, విద్యార్థులు ఇటీవలే పదవ తరగతి (2023-2024) పూర్తయిన రెగ్యులర్ విద్యార్థులు తప్పకుండా తమ ఒరిజినల్ సర్టిఫికేట్లతో (టీసీ, ఎస్ఎస్‌సీ మార్క్స్, మెమో, స్టడీ అండ్ కండక్ట్, క్యాస్ట్, లేటెస్ట్ ఇన్కమ్ సర్టిఫికేట్, ఆధార్ జిరాక్స్, స్పోర్ట్స్ /ఆర్ఫాన్/పీహెచ్‌సీ సర్టిపికేట్, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోతో పైన చూపిన తేదీలలో, తమకు కేటాయించిన కౌన్సిలింగ్ సెంటర్‌లో నందు హాజరు కావాలని, గ్రామీణ ప్రాంత వాసులు రూ.1,50,000, పట్టణ ప్రాంత వాసులకు రూ.2లక్షలు ఆదాయం కలిగిన వారు అర్హులని, ఈ పదావకాశాన్ని విద్యార్థిని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రాంతీయ సమన్వయ అధికారి ఖమ్మం రీజియన్ వెంకటేశ్వరరాజు తెలిపారు. సీట్ల భర్తీ చేయుటకు కులాల వారీగా రిజర్వేషన్ ప్రకారం విద్యార్థిని, విద్యార్థులకు భరీ చేయడం జరుగుతుందని అన్నారు. కౌన్సిలింగ్‌కు హాజరయ్యే విద్యార్థిని, విద్యార్థులు బీ.అరుణకుమారి ఫోన్ 9652949784, దేవదాసు 8309718381, హరిసింగ్ 7989136014, గోవర్ధన్ 9866983320 ప్రిన్సిపాల్‌ల ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి పూర్తి వివరాలు తెలుసుకోవాలని ఆయన కోరారు.

# ఎమ్మెల్సీఎన్నికల బ్యాలెట్ బాక్సుల రవాణాకు కార్యచరణ చేయాలి

## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ విపి గౌతమ్

**ఖమ్మం, మే17, ప్రభాతవార్త:** శాసనమండలి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల నిమిత్తం బ్యాలెట్ బాక్సుల రవాణాకు కార్యచరణ చేయాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ విపి గౌతమ్ తెలిపారు.శుక్రవారం కలెక్టర్ జెడ్పి ఆవరణలోని స్ట్రాంగ్ రూంలో భద్రపరచిన బ్యాలెట్ బాక్సులను పరిశీలించారు. డిస్ట్రిబ్యూషన్‌కు పోలింగ్ అనంతరం నల్గొండలోని రిసెప్షన్ కేంద్రానికి సిబ్బంది,పోలింగ్ సామాగ్రితో వెళ్లుటకు రవాణాకు కార్యచరణ చేయాలన్నారు.టీఎస్ ఆర్టీసీ బస్సులో రూట్ల వారిగా సిబ్బంది బాక్సులు ఎన్నిపడతాయి, ఎన్ని బస్సుల అవసరం ఉంది ప్రణాళిక చేయాలన్నారు. ఈ సందర్భంగా ఆర్టీసీ బస్సులో న్ని బాక్సులు, సిబ్బంది వెళ్లవచ్చో కలెక్టర్ ప్రత్యక్షంగా పరిశీలించారు. ఎన్నికలు సజావుగా జరిగేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్, జిల్లా పౌరసరఫరాల మేనేజర్ శ్రీలత, ఖమ్మం ఎంవిఐ వెంకట రమణ, ఖమ్మం డిపో మేనేజర్ శ్రీనివాసరావు, కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ రాంబాబు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# కంపుకొడుతున్న 'కొత్తగూడెం'

**దుర్గంధం వెదజల్లుతున్న చిన్నబజార్, పెద్దబజార్**

**చెత్తాచెదారంతో నిండిపోయిన డ్రైనేజీలు**

**నెలల తరబడి శుభ్రం చేయని వైనం**

**విజృంభిస్తున్న దోమలతో వ్యాపారులు, ప్రజల ఇక్కట్లు**

**చోద్యం చూస్తున్న అధికారులు...**

**పట్టించుకోని కౌన్సిలర్**

**కమిషనర్‌ను కలిసిన వ్యాపారస్తులు**

**కొత్తగూడెం అర్బన్, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రమైతే పట్టణం రూపురేఖలు మారిపోతాయి... మునుపటి కంటే మరింత అభివృద్ధి చెందుతుందని అందరూ భావించారు కానీ అభివృద్ధి మాట దేవుడెరుగు కానీ... కొత్తగూడెం కంపుకొడుతోందని... దుర్గంధం ఎక్కువవుతోందని... అసలు పారిశుధ్యం అనేది లేకుండా పోయిందని వ్యాపారస్తులు, ప్రజలు చెప్పకనే చెప్తున్నారు.. ప్రతీ రోజు తాము దోమలతో సహజీవనం చేయాల్సి వస్తోందని అంటున్నారు. ప్రధాన వ్యాపార కూడళ్లైన కొత్తగూడెం పెద్దబజార్, చిన్నబజార్లలో డ్రైనేజీలు పూర్తిగా నిండిపోయి దుర్గంధం వెదజల్లుతున్నాయి. దానికితోడు డ్రైనేజీలు చెత్తాచెదారం పేరుకుపోవడంతో మురుగునీరు ఎటూ వెళ్లలేక నెలల తరబడి నిల్వ ఉండటంతో తీవ్ర దుర్గంధం వెదజల్లుతోందని అంటున్నారు. పేరుకే కొత్తగూడెం కానీ... అంతా చెత్తచెత్తదానే ఉందని చెప్తున్నారు. ఇక విద్యుత్ లైన్ల విషయానికి వస్తే ఒకటే పోల్‌కు వందల సంఖ్యలో విద్యుత్ కనెక్షన్లు... అసలు ఏ కేబుల్ ఎవరి ఇంటికి వెళ్లుంతో పసిగట్టాలంటే గంటల వ్యవధి పట్టక తప్పదని అంటున్నారు. సరైన పోల్స్, విద్యుత్ దీపాలు, పారిశుధ్య పనులు జరగడం లేదని, వర్షాకాలంలో రోగాల బారిన పడక తప్పదంటూ వ్యాపారస్తులు లబోదిబోమంటున్నారు.

**- దుర్గంధం వెదజల్లుతున్న చిన్నబజార్, పెద్దబజార్**

రోడ్లపై మురుగునీరు ప్రవహించకుండా, ఇతరులకు ఇబ్బంది కరంగా ఉండకుండా, ప్రజలు వినియోగించే వ్యర్థమైన నీరు వెళ్లేందుకు నిర్మించిన డ్రైనేజీలు ఇప్పుడు మూసుకుపోయాయి. చిన్నబజార్, పెద్దబజార్లలో షాపుల నుంచి వ్యర్థాలు కావొచ్చు, లేదా అక్కడ నివసించే వారు కావొచ్చు, ఇతర వ్యర్థాలు అన్ని ఈ డ్రైనేజీల్లో పేరుకుపోవడంతో పూర్తిగా మూసుకుపోయినట్లు కనిపిస్తున్నాయి. అయితే ఇళ్లల్లో వినియోగించిన వ్యర్థమైన నీరంతా కాలువ నుంచి కిందికి వెళ్లకుండా అడ్డుపడటంతో నెలల తరబడి అక్కడే నిల్వ ఉండిపోతుంది. దీంతో ఆ నీటిలో ఈ వ్యర్థాలు నానిపోయి తీవ్ర దుర్గంధం వెదజల్లుతోంది. ఒకసారి అటువైపు వెళ్లిన వారు మరోసారి వెళ్లాలంటే జంకుతున్నారు. అసలు తీవ్రమైన కంపును భరించలేకపోతున్నామంటూ ప్రజలు లబోదిబోమంటున్నారు. అయినా కానీ అధికారులు పారిశుధ్య పనులు చేస్తున్నామని చెప్తున్నారే కానీ ఎక్కడా ఎలాంటి పారిశుధ్యం కనిపించడం లేదని ప్రజలు చెప్తున్నారు. కేవలం ప్రధాన కూడళ్లు, మెయిన్‌రోడ్‌లో పారిశుధ్య పనులు చేస్తే కాదు గల్లీల్లో కూడా చేయాలని చెప్పకనే చెప్తున్నారు.


**- చోద్యం చూస్తున్న అధికారులు... పట్టించుకోని కౌన్సిలర్**

తామంతా ఇబ్బందులు పడుతున్నాం.. తమ సమస్యలు పరిష్కరించండి అంటూ వ్యాపారస్తులు, ప్రజలు విజ్ఞప్తి చేసుకున్నా కానీ అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారు. గతంలో మూడు నెలలు, ఆరు నెలలకు ఒకసారి గతంలో ప్రైవేట్ లేబర్లతో డ్రైనేజీలను శుభ్రం చేయించేవారు. ట్రాక్టర్లలో చెత్తను ఎత్తి పడేసేవారు. మురుగునీరు నిల్వ ఉండకుండా ఉండేలా చూసేవారు. కానీ ఇప్పుడు అదేమీ లేవు. అన్ని సమస్యలు పరిష్కరించి వార్డును అభివృద్ధి చేస్తానని చెప్పి గెలిచిన కౌన్సిలర్ కూడా పట్టించుకోవడం లేదు. వ్యాపారస్తుల ఇక్కట్లు తెలిసిన వారు తమకు మేలు చేస్తారని గెలిపిస్తే తమ ఇబ్బందులు ఎందుకు పట్టించుకోవడం లేదని పలువురు ప్రశ్నిస్తున్నారు. దోమలతో ప్రతీ రోజు సహ జీవనం చేయక తప్పడం లేదని, మెస్‌డోర్లు ఏర్పాటు చేసుకున్నా కానీ దోమలు ఎలాగోలా ఇంట్లోకి వచ్చి తమను మరింత ఇబ్బందులకు గురి చేస్తున్నాయని అన్నారు. దోమకాటు వల్ల జ్వరాల బారిన పడుతున్నామని చెప్తున్నారు.









**- కమిషనర్‌ను కలిసిన వ్యాపారస్తులు**

"అయ్యా... మేమంతా చిన్నబజార్, పెద్దబజార్ వ్యాపారస్తులం... మా సమస్యలు పరిష్కరించండి సారూ... " అంటూ వ్యాపారస్తులు కమిషనర్‌కు మొరపెట్టుకుంటున్నారు. ఈ నేపథ్యంలో గురువారం కమిషనర్, డీఈ, టీపీవోలను కలిసి వారితో మాట్లాడారు. చిన్నబజార్, పెద్దబజార్‌లో ప్రధానం డ్రైనేజీ సమస్య, రోడ్డు సమస్య ఉందని, విద్యుత్ స్తంభాల ఏర్పాటు చేయాలని, పబ్లిక్ టాయిలెట్ల నిర్మాణం తదితర వాటి గురించి వ్యాపారస్తులందరూ విన్నవించుకున్నారు. అయితే వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అధికారులు చెప్పారు. ఎన్ని రోజులు భరిస్తాం.. ఎంత కాలమని చూస్తాం... ఎవరూ రావడం లేదు... ఏమీ చేయడం లేదు... ఇక తమ ఓపిక నశించిందని వ్యాపారస్తులందరూ మూకుమ్మడిగా కమిషనర్‌కు విన్నవించుకున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి జిల్లాకేంద్రం, నియోజకవర్గ కేంద్రమైన కొత్తగూడెం పట్టణంలో నెలకొన్న ప్రధాన సమస్యలన్నింటినీ పరిష్కరిచాలంటూ కోరుకుంటున్నారు.




## ప్రొఫెసర్ కోదండరామ్ సార్‌కు విద్యాశాఖమంత్రి కేటాయించాలి

అశ్వాపురం,మే17,ప్రభాతవార్త.



తెలంగాణ ఉద్యమ రథసారిధి ప్రొఫెసర్ కోదండరామ్ సార్‌కు విద్యాశాఖమంత్రి పదవి కేటయించి ఎన్నికలముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలని టీజేఎస్ భద్రాద్రికొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి పగడాల కరుణాకర్‌రెడ్డి రాష్ట్రప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం జరిగిన జిల్లా కమిటి సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత పదిసంవత్సరాలుగా కేసీఆర్ నియంతృత్వ పోకడలకు వ్యతిరేకంగా, ప్రజాప్రభుత్వం కొరకు అహర్నిశలు కృషిచేశారని రాష్ట్రంలో ప్రజాపాలన కొనసాగుతున్నందున ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తక్షణమే స్పందించి ప్రొఫెసర్ కోదండరామ్‌కు విద్యాశాఖమంత్రి కేటాయించాలని కోరారు. ఈ సమావేశంలో అశ్వాపురం మండల పార్టీ అధ్యక్షులు సురకంటి ప్రభాకర్‌రెడ్డి గుండాల మండల పార్టీ అధ్యక్షులు గొల్లేపల్లి రమేష్ బూర్గంపాడు మండల పార్టీ అధ్యక్షులు మూల నాగిరెడ్డి నాయకులు పిప్పళ్ళ శ్రీనివాస్ నాగేశ్వరరావు లక్ష్మి మర్రి మధుసూదన్‌రెడ్డి పుల్లయ్య సాయి తదితరులు పాల్గొన్నారు.

## 24న మండల ప్రజాపరిషత్ ఉపాధ్యక్ష పదివికి ఎన్నిక

అశ్వాపురం,మే17,ప్రభాతవార్త

అశ్వాపురం మండల ప్రజాపరిషత్ ఉపాధ్యక్ష పదివికి ఈ నెల 24న ఎన్నిక నిర్వహించుటకు ఎంపీటీసీల ప్రత్యేక సమావేశం నిర్వహించన్నునట్లు ఎన్నికల నిర్వహణ అధికారి పి సైదులురెడ్డి శుక్రవారం పత్రికా ప్రకటనలో తెలిపారు. మండలంలోని ఎంపీటీసీలు మండల ప్రజాపరిషత్ సమావేశమందిరానికి ఉదయం 10గంటలవరకు చేరుకోవాలని తెలిపారు. ఉదయం 11గంటలకు ఉపాధ్యక్ష పదివికి నామినేషన్ ప్రక్రియ ప్రారంభమవుతుందని తెలిపారు. గత ఉపాధ్యక్షుడిపై అవిశ్వాసం వీగడంతో ఎన్నిక అనివార్యమైంది.

## కష్టపడేవారికి ప్రాధాన్యత

**-పట్టభద్రులు ప్రశ్నించే గొంతుకే ఓటు వేయాలి**

**-గ్రాడ్యుయేట్ సమస్యల పట్ల రాకేష్‌రెడ్డికి అవగాహన**

**-జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రేగా**

మణుగూరు, ప్రభాతవార్త, మే 17 :



కష్టపడ్డ ప్రతి కార్యకర్తలకు, నాయకులకు స్థానిక సంస్థల ఎన్నికల్లో ఖచ్చితంగా ప్రాధాన్యత ఉంటుందని జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు హనుమాన్ ఫంక్షన్ హాల్ నందు బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ పినపాక నియోజకవర్గ సన్నాహక సమావేశంలో పాల్గొని మాట్లాడారు. పట్టభద్రులను కలిసి ప్రతి ఒక్క కార్యకర్త మొదటి ప్రాధాన్యత ఓటు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్ధికి పడేలా ప్రభావితం చేయాలన్నారు. ఉన్నత విద్యావంతులు రాకేష్‌రెడ్డికి గ్రాడ్యుయేట్ సమస్యల పట్ల పూర్తి అవగాహన ఉందన్నారు. పట్టభద్రులు ప్రశ్నించే గొంతు రాకేష్‌రెడ్డికి ఓటు వేయాలని కోరారు. ప్రతి కార్యకర్త, నాయకులు సమన్వయంతో సాధ్యమైనంత వరకు ప్రతి పట్టభద్ర ఓటరును కలిసే ప్రయత్నం చేయాలన్నారు. కాంగ్రెస్ అభ్యర్ధి తీన్మార్ మల్లన్నను సొంత పార్టీ వారే వ్యతిరేకిస్తున్నారని అన్నారు. మణుగూరు జెడ్పీటీసీ పోశం నర్సింహారావు, కొలేటి భవానీశంకర్, ముత్యం బాబు, సతీష్‌రెడ్డి, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు కావడం లేదు

**-ప్రశ్నించే గొంతు గెలవాలి**

**-పట్టభద్రుల బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్‌రెడ్డిని గెలిపించాలి**

**-రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర**

మణుగూరు, ప్రభాతవార్త, మే 17 :

కాంగ్రెస్ పార్టీ ఎన్నో హామీలు ఇచ్చిందని ఏ ఒక్క హామీ ఖచ్చితంగా అమలు కావడం లేదని వీటన్నింటినీ ప్రశ్నించే గొంతుక కావాలని పట్టభద్రుల చట్ట సభలోకి ప్రశ్నించే గొంతును పంపాలని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావుతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఖమ్మ-వరంగల్-నల్గొండ పట్టభద్రులు, విద్యావంతులు, మేధావులు, యువత బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డిని గెలిపించాలని కోరారు.



బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆశీర్వాదంతో రాకేష్‌రెడ్డి ప్రచారం మొదలు పెట్టారని అన్నారు. ఈ నెల 27న జరుగుతున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి రాకేష్‌రెడ్డి ఖచ్చితంగా విజయం సాధించబోతున్నారని అన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన అన్ని హామీలు ముందుకు పోవట్లేదని అన్నారు. అన్నింటిని ప్రశ్నించాలంటే బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించాలన్నారు. మూడు జిల్లాల్లో సుమారు 34 నియోజకవర్గాల్లో ఎక్కడికివెళ్లిన మంచి స్పందన ఉందని పట్టభద్రుల, మేధావుల, విద్యావంతుల ఆశీస్సులు ఉన్నాయని ఆనవాయితీ ప్రకారం మళ్లీ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి విజయం సాధిస్తారని అన్నారు. ప్రతి ఒక్క బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త కష్టపడి పని చేయాలని అన్నారు. అనంతరం బీఆర్ఎస్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డి మాట్లాడుతూ ఈ ఎన్నికకు ఎంతో ప్రాముఖ్యత, ప్రత్యేకత ఉందని అన్నారు. పట్టభద్రులు ఇచ్చే తీర్పు ఇది అని ఆయన అన్నారు. అన్ని జిల్లాల్లో మంచి స్పందన ఉందని ఖచ్చితంగా గెలువబోతున్నామని అన్నారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించేగొంతు కావాలో ప్రభుత్వాన్ని ప్రశంసించే గొంతు కావాలో పట్టభద్రులు ఆలోచించి ఆశీర్వదించాలని కోరారు. ఈ సమావేశంలో మణుగూరు జెడ్పీటీసీ పోశం నర్సింహారావు, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, కొలేటి భవాశంకర్, పొడెం నరేంద్రకుమార్, బీఆర్ఎస్ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు ముత్యం బాబు, అడపా అప్పారావు, వట్టం రాంబాబు, యాదగిరిగౌడ్, కుంట లక్ష్మణ్, నాగెల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సమస్య పరిష్కరించాలి

**-సింగరేణి జీఎంను కలిసి ఏఐటీయూసీ నాయకులు**

మణుగూరు, ప్రభాతవార్త, మే 17 :



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో పని చేస్తున్న సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నాయకులు స్థానిక జీఎం కార్యాలయంలో ఏరియా జీఎం దుర్గం రామచందర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పీకే ఓసీ-2 నందు హిందుస్తాన్ ట్రేడ్ ఓవర్సీస్ ప్రైవేటు లిమిటెడ్ కంపెనీలో కార్మికులు 12 గంటలు శ్రమిస్తే కేవలం 8 గంటలకు కూడా వేతనం సరిగా ఇవ్వడం లేదన్నారు. ప్రశ్నిస్తే వేతనంలో నెలకు రూ.వెయ్యి నుండి రెండు వేలు కోత విధిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. మూడు నెలల క్రితమే హిందుస్తాన్ ట్రేడ్ ఓవర్సీస్ ప్రైవేట్ లిమిటెడ్ కార్మికుల సమ్యలను ఆ కంపెనీ జీఎం సుబ్బారావు దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఏమాత్రం స్పందన లేదని ఇంకా వేధింపులు ఎక్కువయ్యాయని అన్నారు. సింగరేణి సంస్థ యాజమాన్యం ప్రత్యేక దృష్టి పెట్టి కార్మికుల సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.లక్ష్మీనారాయణ, రాంనర్సయ్య, జి.వీ, తోట రమేష్, సురేందర్, అవినాష్, జావీద్, సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రై డే డ్రై డే

మణుగూరు, ప్రభాతవార్త, మే 17 :

మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా వైద్య అధికారి ఆదేశాల మేరకు ఫ్రై డే డ్రై డే కార్యక్రమంలో భాగంగా మండలంలోని అన్ని ఆరోగ్య కేంద్రాల్లో పరిసరాల పరిశుభ్రతపై వైద్య సిబ్బంది అవగాహన కల్పించారు. నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని అన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. రాంప్రసాద్, నాగజ్యోతి, జ్యోతి, శారధ తదితరులు పాల్గొన్నారు.



## మున్నూరు కాపుల చైతన్య యాత్ర

మణుగూరు, ప్రభాతవార్త, మే 17 :




మున్నూరు కాపు తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జెడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచు, వార్డు సభ్యులు, కౌన్సిలర్, కార్పోరేటర్, మున్నూరు కాపు పటేల్స్ అభ్యర్థుల గెలుపు కోసం నిర్వహిస్తున్న చైతన్య యాత్ర శుక్రవారం మణుగూరుకు చేరుకుంది. ఈ సందర్భంగా మణుగూరులో మున్నూరుకాపు సంఘం నాయకులు వారికి స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాపు సంఘం అధ్యక్షులు కొండ దేవయ్యపటేల్, మణుగూరు మండల మున్నూరు కాపు సంఘం నాయకులు గాజుల రమేష్‌కుమార్, డాక్టర్ గాజుల కోటేశ్వర్‌రావు, ఆవుల కనకయ్య, బేతంచర్ల వెంకటేశ్వర్లు, గాజుల పూర్ణచందర్‌రావు, మర్రి సారంగపాణి, టి.వెంకటేశ్వరరావు, చరణ్, సురేంద్రపటేల్, రాంమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్‌రెడ్డికి సన్మానం

మణుగూరు, ప్రభాతవార్త, మే 17 :




ఖమ్మం-వరంగల్-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి పోటీ చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డి శుక్రవారం రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రతో కలిసి మణుగూరుకు విచ్చేయడంతో స్థానిక బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు జెడ్పీటీసీ పోశం నర్సింహారావు, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, కొలేటి భవానీశంకర్, పొడెం నరేంద్రకుమార్, బీఆర్ఎస్ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు ముత్యం బాబు, అడపా అప్పారావు, వట్టం రాంబాబు, యాదగిరిగౌడ్, కుంట లక్ష్మణ్, నాగెల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆటల్లో గెలుపోటములు సహజం : వార్తా ఆర్ఎం రత్నం

## క్రికెట్‌లో మనోళ్లు ఇరగదీశారు...

- ఫైనల్‌కు చేరుకున్న కొత్తగూడెం క్రికెట్ క్లబ్ జట్టు
- మూడు మ్యాచ్‌లలో రెండు మ్యాచ్‌లు మన సొంతం - నేడు ఫైనల్ మ్యాచ్



కొత్తగూడెం స్పోర్ట్స్, ప్రభాతవార్త: క్రికెట్ పోటీల్లో మనోళ్ల సత్తా చాటుకున్నారు... తమ బ్యాటింగ్, బౌలింగ్ పవర్‌తో ఇరగదీశారు. ప్రత్యర్థి జట్లకు చుక్కలు చూపించారు. వరుసగా మూడు మ్యాచ్‌లు ఆడితే అందులో రెండు మ్యాచ్‌లను గెలుచుకొని తమ సత్తా ఏంటో మరోసారి నిరూపించుకున్నారు... క్రికెట్ కప్ పోటీల్లో కొత్తగూడెం క్రికెట్ క్లబ్ జట్టు తలపడి విజయ కేతనం ఎగురవేసింది. శనివారం జరిగే ఫైనల్ మ్యాచ్‌కు అర్హత సాధించింది. మొదటి మ్యాచ్ ఎస్‌వీ క్రికెట్ క్లబ్‌కు, భద్రాద్రికొత్తగూడెం క్రికెట్ క్లబ్ జట్ల మధ్య జరిగింది. ఈ సందర్భంగా తొలిరోజు మ్యాచ్‌ను వార్తా దినపత్రిక రీజినల్ మేనేజర్ జేవీ రత్నం





కోచ్ దిశానిర్దేశంలో క్రమశిక్షణతో ప్రాక్టీస్ చేస్తూ ఎప్పటికప్పుడు సంసిద్ధంగా ఉండి ఎక్కడ మ్యాచ్ జరిగినా సరే అక్కడికి వెళ్లి పాల్గొని విజేతలుగా నిలుస్తున్నారు. జిల్లా ఖ్యాతిని రాష్ట్రం నలుమూలలా ఇనుమడింపజేస్తున్నారు. వీరంతా అండర్ 14 జట్టు... చిచ్చర పిడుగులు ఆటల్లో తామేమీ తక్కువ కాదన్నట్లుగా ఆడిమరీ చూపిస్తున్నారు. భద్రాచలంలో జరిగిన ఫ్రెండ్లీ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆటల్లో గెలుపోటములు సహజం అని, క్రమశిక్షణతో ప్రాక్టీస్ చేస్తే విజయం తప్పక వరిస్తుందని అన్నారు. ఓడిన వారు నిరాశ చెందవద్దని, ఇప్పుడు జరిగిన మిస్టేక్స్ మున్ముందు జరగకుండా చూసుకోవడానికి ఇదొక పాఠం అన్నారు. జీవితంలో కూడా ఉన్నత స్థాయికి చేరుకోవాలంటే కష్టపడక తప్పదని అన్నారు. చిన్న వయస్సు నుంచే కోచ్‌లు చెప్పే మెళకువలు పాటిస్తూ క్రీడల్లో మంచి ప్రతిభ కనపర్చాలన్నారు. భద్రాచలం టీపీ గ్రౌండ్‌లో జరుగుతున్న మ్యాచ్‌లో బెస్ట్ క్రికెట్ అకాడమీ, కొత్తగూడెం క్రికెట్ క్లబ్, ఖమ్మం జట్టు, ఎస్‌వీ క్రికెట్ అకాడమీ సూర్యాపేటలు పాల్గొన్నాయి. మొదటి మ్యాచ్ బీసీఏ భద్రాచలం వర్సెస్ ఎస్‌వీ సూర్యాపేట మధ్య జరుగగా రెండో మ్యాచ్ భద్రాద్రి క్రికెట్ క్లబ్, ఖమ్మం జట్ల మధ్య జరిగాయి. మూడో మ్యాచ్ ఎస్‌వీ క్రికెట్ క్లబ్ వర్సెస్ భద్రాద్రి కొత్తగూడెం క్రికెట్ క్లబ్ మధ్య జరిగాయి. జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో జరిగే పోటీల్లో పాల్గొని విజేతలుగా నిలవాలని సూచించారు. ఈ సందర్భంగా వార్తా ఆర్ఎం జేవీ రత్నం క్రీడాకారుల కోసం తన సొంత ఖర్చులతో వసతిని ఏర్పాటు చేయించారు. ఏమైనా అవసరం ఉన్నా తాను చూసుకుంటానని చెప్పారు. బీకేసీసీ కోచ్ నిరంజన్ నేతృత్వంలో శిక్షణ పొందుతున్న జట్టును ఆయన ప్రత్యేకంగా అభినందించారు. క్రికెట్ పోటీల నిర్వాహకుడు తేజ, కోచ్‌లు నిరంజన్, క్రీడాకారులు, స్థానికులు పాల్గొన్నారు.

## ఎంఎల్‌సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్ధిని గెలిపించండి : ఎమ్మెల్యే కోరం

ఇల్లందు,అర్బన్,మే, ప్రబాతవార్త17: ఈ నెల 27 జరిగే పట్టభద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్డీ తరుపున పోటీ చేస్తున్న తీన్మార్ మల్లన్నను గెలిపించాలని ఎమ్మెల్యే కోరం కనకయ్య పట్టభద్రులకుపిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ఎన్నికల సమావేశంలో అయన పాల్గొని మాట్లాడారు. తీన్మార్ మల్లన్న అన్నిరకాల ప్రజల సమస్యలపై పట్టు ఉన్న వ్యక్తి గెలిపించకోవాల్సి అవసరం మనందరిపై ఉందన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకోని పట్టబధ్రులు కాంగ్రెస్ అభ్యర్దినిగెలిపించాలన్నారు. ఈ



సమావేశంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు డానియల్,ఇతర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# మాయమాటలు చెప్పే కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పండి

### -నిరుద్యోగుల పక్షాన పోరాడే బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీని గెలిపించండి



భద్రాచలంటౌన్, ప్రభాతవార్త: భద్రాచలం పట్టణంలో రెడ్డి సత్రం నందు భద్రాచలం నియోజకవర్గం పట్టభద్రుల సమావేశం నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ నాయకులు మానే రామకృష్ణ అధ్యక్షతన జరిగింది. ఖమ్మం నల్గొండ వరంగల్ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్ రెడ్డి, ఏనుగుల రాకేష్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ.. విద్యావంతులు, మేధావులు ఆలోచించి ప్రజల పక్షాన నిరుద్యోగుల పక్షాన పోరాడే గొంతుకగా వస్తున్న నన్ను ఆదరించాలని, మోసగాలను ఓడించాలని కోరారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిరుద్యోగుల విషయంలో 50 వేల మెగా డిఎస్సీ విడుదల చేస్తామని చెప్పి మాయమాటలతో నిరుద్యోగులను మోసం చేసిందని పదేళ్ల కేసీఆర్ పాలనలో రాష్ట్రంలో నిరుద్యోగుల కొరకు అనేక పాలసీలు రూపొందించారని అన్నారు. పట్టభద్రులందరూ ఆలోచించి ప్రశ్నించే గొంతుక మీ ముందుకు వస్తున్న నన్ను ఆదరించి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఇదే క్రమంలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ.. కేసీఆర్ పాలనలో పదివేలు రాష్ట్రం సుబిక్షంగా ఉందని, రాష్ట్రంలో ఏ ఒక్క వర్గానికి కష్టం వచ్చినా గులాబీ జెండా అండగా ఉందని, మరొకసారి నల్లగొండ ఖమ్మం వరంగల్ నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగురవేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అదేవిధంగా జిల్లా పార్టీ అధ్యక్షులు, మాజీ ప్రభుత్వ విఫ్ రేగా కాంతారావు మాట్లాడుతూ.. నిరుద్యోగులను మోసం చేస్తూ అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీకి ఎన్నికల్లో పట్ట బద్రులు బుద్ది చెప్పాలని విద్యావంతులకు మోసగాళ్లకు జరిగే ఎన్నికల్లో విద్యావంతుడైన రాకేశ్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో నియోజకవర్గ నాయకులు బోదెబోయిన బుచ్చయ్య, దొడ్డి తాతారావు, తాండ్ర వెంకట రమణరావు, వాజేడు వెంకటాపురం మండల అధ్యక్షులు పెనుబల్లి రామకృష్ణారెడ్డి, గంప రాంబాబు, చర్ల మండల నాయకులు లంకరాజు, దుమ్ముగూడెం గంప రాంబాబు, చర్ల మండల నాయకులు లంకరాజు, దుమ్ముగూడెం మండల అధ్యక్ష కార్యదర్శులు అన్నే సత్యాలు, కనితి రాముడు, భద్రాచలం మండల పార్టీ నాయకులు ఆకోజు సునీల్ కుమార్, పడిసిరి శ్రీనివాస్, ప్రభోద్ కుమార్, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.




ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు పెంచాలి : మాజీ ఎమ్మెల్యే గుమ్మడి




ఇల్లందు,అర్బన్,మే, ప్రబాతవార్త17: సింగరేణి సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల సుప్రింకోర్టు అమలు చేసిన హైపవర్ కమిటీ వేతనాలు తక్షణమే అమలు చేయాలని మాజీఎమ్మెల్యే,ప్రజాపథం రాష్ట్ర నాయకుడు గుమ్మడి నర్సయ్య సింగరేణి యజమాన్యాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్బగ జరిగిన సమావేశంలో అయన పాల్గొని మాట్లాడుతూ, పదేళ్ళు తెలంగాణను పాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం,మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఒక పైసా పెంచలేదని, ఇవ్వలేదని ఆవేదనవ్యక్తం చేశారు. కార్మిక, రైతాంగ సమస్యలు పరిష్కరిస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం,ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అయిన కాంట్రాక్టుకార్మికుల వేతనాలు పెంచాలని, పెనాల్టీ విధానం రద్దు చేయాలని, కాంట్రాక్టు కార్మికుల పీఎఫ్ లెక్క తేల్చాలని, పర్మినెంట్ కార్మికులకు కలిపిస్తున్న సౌకర్యాలుకలిపించాలని డిమాండ్ చేశారు. అనంతరం నూతన బ్రాంచి కమిటిని ఎన్నుకున్నరు. అధ్యక్షుడిగా వెంకట్, ఉపాధ్యాక్షుడిగా బాలుచౌహన్, కార్యదర్శిగా కొత్తపల్లిరఘు, కోశాధికారిగా సత్యనారయణలతో పాటు ఇతర కమిటీ సభ్యులను ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో యాకుబ్‌షావాళి, శ్యామల, సైదా, శారద, నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రైతాంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసింది: మాజీ ఎమ్మెల్యే హరిప్రియ




ఇల్లందు,అర్బన్,మే, ప్రబాతవార్త17: ఎన్నికల్లో రైతులకు అమలుకు సాద్యంకాని హామీలను ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు నిలదీయాలని మాజీ ఎమ్మెల్యే హరిప్రియ రైతులకు,ప్రజలకుపిలుపునిచ్చారు. పార్టీ పిలుపు మేరకు నియెజకవర్గ కేంద్రంలో ధర్నా చేయలని పిలుపు నివ్వగా జగదాంబ సెంటర్‌లోని తెలంగాణ తల్లి విగ్రహం వద్దనిరసన వ్యక్తం చేసారు. ఈ సందర్భంగ హరిప్రియ, దిండిగాల రాజేందర్‌లు మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో రైతులకు రూ. 500 బోనస్, ధ్యానంప్రభుత్వం కొనుగోలు చేస్తామని, రూ. 2లక్షల రుణ మాఫీ, తడిసిన ధాన్యం సైతం కొనుగోలు చేస్తామని, అన్ని రకాల ధాన్యం కొనుగోలు చేస్తామనిచెప్పి ఒక్కటంటే ఒక్కటి కుడా అమలు చేయలేదన్నారు. మరల ఇటీవల జరిగిన లోక్ సభ ఎన్నికల్లో సైతం తప్పుడు హామీలు ఇచ్చారని అయినప్పటికిప్రజలు నమ్మలేదన్నారు. ఈ సారి ప్రజలు కాంగ్రెస్ మాటలు నమ్మలేదన్నారు. రైతులకు అందించే కరెంట్‌ను సైతం అందించటంలో విపలం చెందిందన్నారు. రైతుబంధు డబ్బులు సైతం ఇవ్వలేదన్నారు. ఇలాంటి ప్రభుత్వాన్ని తక్షణమే దింపేయాల్సి న అవసరం ఉందన్నారు. భవిష్యత్తులో జరిగే స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ది చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ,కౌన్సి లర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కోతకు గురైన రోడ్డుకు మోక్షం ఎప్పుడో.?

## ఇబ్బందులు పడుతున్న ప్రజలు



దమ్మపేట, మే 17 ప్రభాతవార్త:
మండల కేంద్రం దమ్మపేటలోని శివాలయం సమీపంలో కోతకు గురైన రోడ్డుకు మోక్షం కనిపించడం లేదు. రోడ్డ కొట్టుకుపోయి ఐదు నెలలు కావస్తున్నా మరమ్మత్తులు చేసిన దాఖలాలు లేక పోవడంతో స్థానికులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. వివరాలలోకి



వెళితే మీచౌంగ్ తుఫాన్ ప్రభావంతో గత ఏడాది డిసెంబర్ 5న దమ్మపేట శివాలయం సమీపంలోని పేరంటాల చెరువుకు భారీగా వరద నీరు చేరుకుంది. ఈ క్రమంలో శివాలయం సమీపంలో రోడ్డ భారీగా కోతకు గురైంది. మీచౌంగ్ తుఫాన్ కారణంగా నష్టపోయిన రోడ్లను, పంటలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా ఆర్అండ్బి, నీటి పారుదల శాఖ, విద్యుత్ శాఖ తదితర అధికారులతో పర్యవేక్షించారు. వెంటనే సంబంధిత అధికారులకు మరమ్మత్తుల అంశంపై త్వరితగతిన పనులు చేపట్టాలని సంబంధిత శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కాని జిల్లా



కలెక్టర్ చేసిన ఆదేశాలు నేటి వరకూ కార్యరూపం దాల్చలేదు. అంతే కాకుండా వారం రోజుల తరువాత అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ దెబ్బతిన్న, కోతకు గురైన రోడ్డును పర్యవేక్షించి అధికారులకు మరమ్మత్తులు వెంటనే చేయాలని ఆదేశాలు కూడా జారీ చేయడం జరిగింది. రోడ్డ కోతకు గురై దాదాపు ఆరు నెలలు కావస్తున్నా అధికారులు పట్టించుకోక పోవడంపై స్థానికులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. అంతే కాకుండా మరలా వర్షాకాలం సమీపిస్తుండటంతో పడే వర్షాల ధాటికి రోడ్డుకు పూర్తిగా కోతకు గురయ్యే అవకాశం ఉందని



అప్పుడు మరింత ప్రమాదం పెనుముప్పుగా మారే అవకాశం ఉందని స్థానికులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. వెంటనే సంబంధిత అధికార యంత్రాంగం కోతకు గురైన రోడ్డును మరమ్మత్తులు చేసే చర్యలు తీసుకోవాలని పలువురు ముక్త కంఠంతో కోరుతున్నారు.

## ఓటర్ లిస్ట్‌ను ఎత్తుకుపోయిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి



అశ్వారావుపేట రూరల్, మే 17 ప్రభాతవార్త:
పోలింగ్ బూత్ నుండి ఓటరు లిస్ట్ ఎత్తుకు పోయిన కాంగ్రెస్ కార్యకర్తలపై చర్యలు తీసుకోవాలని స్థానిక తహశీల్దార్‌కు శు క్రవారం కొందరు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఫిర్యాదు చేసిన వారిలో ఒకరైన నార్లపాటి శ్రీనివాసరావు మాట్లాడుతూ 13వ తేదీన జరిగిన పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా పేరాయగూడెం పంచాయతీలోని బూత్‌నెంబర్ 164లో పోలింగ్ జరుగుతున్న సమయంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్త మిండా హరికృష్ణ అక్రమంగా బూత్‌లోకి ప్రవేశించి ఏజెంట్‌లు చెక్ చేస్తున్న లిస్ట్‌ను ఎత్తుకెళ్ళాడు. ఈ విషయాన్ని తెలుసుకొని మేము ప్రశ్నించగా నేను అధికార పార్టీ కార్యకర్తని అంటూ బయటకు వెళ్ళి దొంగ ఓట్లు వేయుటకు తమ వర్గీయులను ప్రభావితం చేస్తున్నాడు. ఈ విషయాన్ని అక్కడే విధుల్లో ఉన్న పోలీస్ కానిస్టేబుల్‌కు తెలిపామని కావున సదరు వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

## నిరుద్యోగుల సమస్యలపై ప్రశ్నిస్తా



కురవి,మే17,ప్రభాతవార్త
త్వరలో జరుగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో నన్ను గెలిపిస్తే నిరుద్యోగుల సమస్యలపై నిత్యం ప్రశ్నిస్తానని స్వతంత్ర్య ఎమ్మెల్సీ అభ్యర్థి పాలకురి అశోక్ అన్నారు. శుక్రవారం గ్రాడ్యుయేట్స్ ఓటర్లను కలసి మద్దతు కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. తాను నిరుద్యోగులకు అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానన్నారు. ఆయన వెంట నిరుద్యోగులు ఉన్నారు.

## ఘనంగా జగద్గురు మద్విరాట్ వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధనోత్సవం



మరిపెడ,మే17,ప్రభాతవార్త
కాలజ్ఞాన ప్రధాత, జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి 331వ ఆరాధన మహోత్సవాన్ని మండలకేంద్రంలోని విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం విశ్వబ్రహ్మణులు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. కాలజ్ఞాని వీరబ్రహ్మేంద్రస్వామివారు సజీవ సమాధి విశిష్టలోకి వెళ్లిన రోజు కావడంతో మరిపెడ విశ్వకర్మసంఘం ఆధ్వర్యంలో శ్రీపోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి,గోవిందమాంప వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరబ్రహ్మేంద్రస్వామివారు సజీవ సమాధి నిష్ట వహించి 330సంవత్సరాలు పూర్తిచేసుకొని 331వ సంవత్సరంలోకి అడుగుపెట్టారని వీరబ్రహ్మేంద్రస్వామివారి కరుణ కటాక్షాలతో ప్రజలందరు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని వారు వేడుకున్నట్లు తెలిపారు. అనంతరం భక్తులకు తీర్ధప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రహ్మణసంఘం అధ్యక్షుడు అనుముల సుధాకర్, ఉపాధ్యక్షుడు కొరవి మధు, ప్రధాన కార్యదర్శి రమేష్, కోశాధికారి చంద్రమౌళి, రమణ, సతీష్, రాజేష్, శంకరయ్య, రమేష్, రవి, శ్రీనివాస్, బ్రహ్మం, రవి, ఉపేందర్, భరత్ తదితరులు పాల్గొన్నారు.




## అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి

## నేడు కన్యకాపరమేశ్వరి అమ్మవారి జన్మదినోత్సవ వేడుకలు

దమ్మపేట,ఏజెన్సీ,మే,17,ప్రభాతవార్త
కన్యకాపరమేశ్వరి అమ్మవారి జన్మదిన వేడుకలను దమ్మపేట మండల ఆర్యవైశ్య సంఘం,వాసవి క్లబ్ అద్వర్యంలో శనివారం నిర్వహిస్తూన్నట్టు సంఘ సభ్యులు తెలిపారు. ఆర్యవైశ్యుల ఇంటి ఆడపడుచు,ఇలవేల్పుగా పూజించే శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి జన్మదినోత్స వ వేడుకలు దమ్మపేట అయ్యప్ప స్వామి ఆలయ ప్రాంగణములో వేంచేసియున్న అమ్మవారి వద్ద నిర్వహిస్తున్నామని తెలిపారు.శనివారం ఉదయం 6 గం;ల నుండి కలశస్థాపన,పంచామృత అభిషేకలు,నూతన వస్త్రాలంకరణ,మహిళలచే సామూహిక కుంకుమ పూజలు,నారాయణ సేవ,అన్న ప్రసాద వితరణ నిర్వహిస్తున్నారు.కావునా యావన్మంది ఆర్యవైశ్యులు ఈ కార్యక్రమంలోపాల్గోవలసిందిగా మండల ఆర్యవైశ్య సంఘం,వాసవి సభ్యులు కోరారు.

## నేటి నుండి ముత్యాలమ్మ తల్లి జాతర

దమ్మపేట,ఏజెన్సీ,మే,17,ప్రభాతవార్త ;
మండల కేంద్రంలోని ముత్యాలమ్మ తల్లి జాతరను శనివారం నుండి ఐదు రోజులపాటు నిర్వహించనున్నట్టు ఆలయ కమిటి సభ్యులు తెలిపారు.శ నివారం నుండి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నమని, అలాగే ఐదు రోజులపాటు ప్రతి రోజు రాత్రి వేడుకలు, సాంస్కృతిక కార్యక్రమలు నిర్వహిచనున్నట్లు ఆలయ కమిటి భ్యులు తెలిపారు,జాతర మహోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గోని జాతరను విజయవంతం చేయాలని కోరారు.

## వైభవంగా వీరబ్రహ్మం జీవసమారాధన ఉత్సవాలు



దమ్మపేట రూరల్ ,మే 17 ప్రభాతవార్త :
విశ్వబ్రాహ్మణుల కులదైవం,కాలజ్ఞాన బ్రహ్మ శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి జీవ సమారాధన సందర్భంగా స్థానిక వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో విశ్వబ్రాహ్మణులు శుక్రవారం వైభవంగా వీరబ్రహ్మం జీవసమారాధన కార్యక్రమాన్ని అత్యంత భక్తి శ్రద్దలతో జరిపారు. వేకువజాము నుండే ప్రత్యేక పూజలు అభిషేకాలు, వేధమంత్రోశ్చరణతో ప్రత్యేక పూజలు జరిపారు. స్థానిక గురుస్వామి శ్రీరాముల నర్సింహాచారి, తునికపాటి సత్యనారాయణా చారి ఆధ్వర్యంలో జరిపిన కార్యక్రమానికి మండల పరిదిలోని విశ్వబ్రాహ్మణులు అధిక సంక్యలో పాల్గొని స్వామివారికి అర్చనలు, అభిషేకాలు జరిపారు. వీరబ్రహ్మేంద్ర స్వామి వారు సజీవ సమాధికాబడి నేటికి 331 సంవత్సరాలు గడిచిన సందర్బంగా కడప జిల్లాలోని కందిమాలై పల్లి గ్రామంలో ఏవిధంగా నైతే బ్రహ్మేంద్ర స్వామికి జీవసమారాధన ఉత్సవాలు నిర్వహిస్తారో అదేవిధంగా మారుమూల పల్లె గ్రామాలలో ఉన్న విశ్వబ్రాహ్మణుల ఆలయాలలో కూడా జీవసమారాధన ఉత్సవాలు జరుపుకోవడం జరుగుతుందని విశ్వబ్రాహ్మణులు తెలిపారు. కార్యక్రమం అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. విశ్వబ్రాహ్మణ సంఘ పెద్దలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పేమెంట్స్ కోసం కాంట్రాక్టర్ల ఎదురుచూపులు

**-నిధులు విడుదల చేయని ప్రభుత్వం- మండలంలో 24 ప్రభుత్వ పాఠశాలల్లో పూర్తైన పనులు**

**-పెండింగ్లో సుమారు కోటి రూపాయల మన ఊరి మనబడి పనుల బిల్లులు**

**-పాఠశాలలకు తాళాలు వేస్తామంటున్న బాధితులు**

*కారేపలి, మే 17, ప్రభాతవార్త :*

ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని లక్ష్యం మంచిదే కానీ పనులు పూర్తిచేసి నెలలు దాటుతున్న బిల్లులు చెల్లింపుల్లో జరుగుతున్న తీవ్ర జాప్యం పలువురు మాజీ సర్పంచులకు ఆర్థికపరంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు పలువురు పనులు ప్రారంభించినప్పుడు సర్పంచులుగా కొనసాగిన వారు నేడు మాజీ లయ్యారు దీంతో చేసిన పనులకు బిల్లులు చెల్లింపులు ఎన్ని నెలలు పడుతుందోనని ఆందోళన చెందుతున్నారు సింగరేణి మండలం లో మన ఊరు మనబడి కార్యక్రమానికి సంబంధించి పాఠశాలల్లో పనులు పూర్తి చేయాలని జిల్లా అధికారులు ఆదేశించిన మేరకు సంబంధిత కాంట్రాక్టర్లు అప్పులు చేసి పనులు పూర్తి చేశారు అయితే నిధుల విడుదలలో తీవ్ర జాప్యం జరుగుతుండడంతో పూర్తయిన పనులకు పైకము వడ్డీలకు తీసుకువచ్చి పూర్తి చేస్తే బిల్లుల చెల్లింపులో ఎందుకు జాప్యం జరుగుతుందని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఈ నెలాఖరులోపు బిల్లులు చెల్లించకపోతే పాఠశాలలకు తాళాలు వేసి ఆందోళన చేపట్టాల్సిన పరిస్థితి నెలకొంటుందని తెలిపారు దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి సింగరేణి మండలంలో మన ఊరి





మనబడి కార్యక్రమం కింద మండలంలో 42 పాఠశాలల్లో 24 ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన పనులు పూర్తయ్యాయి ప్రస్తుతం కొన్ని పాఠశాలల్లో పనులు నిర్వహిస్తున్నారు కాగా చేసిన పనులకు సంబంధించి సుమారు కోటి రూపాయలకు పైగా ప్రభుత్వం బిల్లులు చెల్లించాల్సి ఉంటుంది, మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల రక్షణకు ప్రహరీల, నిర్మాణం తాగునీటి సౌకర్యం, వంట గదులు, ఫ్లోరింగ్, విద్యుత్ సౌకర్యం, మూత్రశాలలు, ఫర్నీచర్, మధ్యాహ్న భోజనం చేసేందుకు డైనింగ్హాల్స్ నిర్మాణం, మౌలిక వసతుల కల్పనకు సర్కార్ నిధులు మంజూరు చేసింది. జాతీయ ఉపాధిహామీ పథకం నిధులను ఈ పనులకు కేటాయించారు. పేరుపల్లి రెండు ప్రాథమిక పాఠశాలలో పనులు పూర్తి చేసిన మాజీ సర్పంచ్ అజ్మీర నాగేశ్వరరావుకు 13 లక్షల రూపాయలకు పైగా పెండింగ్ బిల్లులు రావలసి ఉంది ఇప్పటివరకు కేవలం మూడు లక్షల 4000 రూపాయలకు వచ్చినట్లు తెలిపారు అదేవిధంగా సూర్య తండ మాజీ సర్పంచ జర్పుల శాంతి హచ్చు 8 లక్షలకు పైగా భాగ్యనగర్ తండా సర్పంచి ఇస్లావత్ సుజాత బన్సీలాల్ సుమారు 12 లక్షల పైగా పూర్తి చేసిన పనులకు బిల్లులు చెల్లించాల్సి ఉంటుంది ఇకపోతే కొన్ని పాఠశాలలకు బిల్లుల చెల్లింపుల్లో జాప్యం జరుగుతుండడంతో అసంపూర్తి పనులకు బకాయిలు చెల్లించడంతో పాటు అసంపూర్తిగా ఉన్న పనులను పాఠశాలలో ప్రారంభించే లోపు పూర్తి జాగేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది ఈ విషయమై మండల విద్యాశాఖ అధికారి జయరాజును వివరణ అడగ్గా 24 పాఠశాలల్లో మన ఊరు మన బడి కింద ప్రారంభించిన పనులు పూర్తయ్యాయని పెండింగ్ బిల్లులు రావాల్సి ఉంటుందన్నారు.

## విత్తనాలు ఎంపిక, కొనే విషయంలో

# రైతులు జాగ్రత్తలు పాటించాలి: ఏవో

*కొణిజర్ల, మే17,ప్రభాతవార్త:*

రైతులందరూ మీరు రకమైన విత్తనాలు ఎంపిక, కొనుగోలు విషయంలో వ్యవసాయశాఖ సూచనతో తగు జాగ్రత్తలు పాటించాలని స్థానిక కొణిజర్ల మండల వ్యవసాయ అధికారి డి.బాలాజి రైతులను ఉద్దేశించి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ సీజన్ రైతులు విత్తనాలు తీసుకునేటప్పుడు తప్పనిసరిగా లైసెన్స్ కలిగిన విత్తన దుకాణాల వారి వద్దనే విత్తనాలు కొనుగోలు చేయాలని, మామూలు గుడ్డ సంచులు, ప్యాకింగ్ లేకుండా, కంపెనీ పేరు లేకుండా మా విత్తనాలు ఎక్కువ దిగుబడి వస్తాయని ఎవరైనా చెపితే అటువంటి వారి మాటలు నమినమ వాటిని కొనవద్దని తెలిపి ఆదికృత డీలర్స్ అంటే లైసెన్స్ కలిగి ఉండి ఆ లైసెన్స్ కరెక్ట్గా ఉండిన వారి వద్ద నుండి విత్తనాలు కొనుగోలు చేయాలని, తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన విత్తన దుకాణాల దగ్గర తీసుకుంటే మంచిదని, చుట్టుప్రక్కల సరిహద్దు గల గ్రామాల్లో ప్రక్క రాష్ట్రంలో విత్తన దుకాణాల్లో తీసుకుంటే విత్తనం మొలకెత్తకపోయినా, సరిగా పూత రాకపోయినా, సరిగా కాత కాకపోయినా వారి మీద మనం ఏ విధమైన ఫిర్యాదు చేయడానికి అవకాశం ఉండదని, ఆ స్టేట్కి పోయి అక్కడ వ్యవసాయ అధికారికి ఫిర్యాదు చేయాల్సి ఉంటుంది. కనుక అక్కడ క్వాలిటీ కంట్రోల్కి ఇక్కడ వ్యవసాయ అధికారులకు గాని ఇక్కడ అధికారులు కాని ఏవి హక్కులు ఉండవు.

కనుక రైతులందరూ మన తెలంగాణ రాష్ట్రానికి సంబంధించి విత్తనాలు లైసెన్సులు




కలిగి ఉన్న దుకాణాల వద్దనే విత్తనాలు కొనుగోలు చేసుకోవాలని సూచించి ఎవరో గుర్తుతెలియని వారు బండ్ల మీద గాని, మోటార్ సైకిల్ మీద గాని, కార్లలో గాని వచ్చి పలానా చోట బాగా పండింది, మా విత్తనాలు దిగుబడి ఎక్కువ వస్తుంది అని చెప్పుతూ మీ వద్ద డబ్బులు తీసుకొని వెళ్లిపోతారు.

అలాంటప్పుడు ప్రతి రైతు మోసపోవడానికి అవకాశం ఉంది. కనుక రైతులు విత్తనాలు తీసుకునే విషయంలో రైతులు లైసెన్స్ కలిగి ఉన్న డీలర్ వద్ద విత్తనాలు తీసుకోవాలి. ఆ విత్తనాలైనా పతి, మిరప విత్తనాలు లేదా విత్తన రకం ఇంతక ముందు మంచిగా పండిందా లేదా అని గ్రామాల్లో బాగా పండించిన రైతుల వద్ద తెలుసుకోవడం లేదా మండల, గ్రామస్థాయి వ్యవసాయ అధికారులను సంప్రదించి వివరాలు తెలుసుకోగలరు. దాంతో పాటు బ్రీడర్ సీడ్స్ /ఫౌండేషన్ సీడ్ లేదా సర్టిఫైడ్ అనేది విత్తన ప్యాకెట్లు మీద చూసుకోవాలి. విత్తనాల కొనుగోలు అనంతరం విత్తనాలతో పాటు రసీదు అంటే బిల్లు తీసుకోవాలని, ఆ బిల్లులో రైతు సంతకం చేయాలి. అమ్మిన డీలర్ కూడా సంతకం ఉండేటట్లు చూసుకోవాలని, తదుపరి విత్తనాల సంచులు కొనుగోలు చేసిన తర్వాత వాటిని పంట కాలం అయ్యే వరకు జాగ్రత్తగా భద్రపరచుకోవాలని, కొందరు రైతులు ఈ మధ్య యు ట్యూబ్లలో కూడా మా విత్తనాలు వేయడం వలన ఈ రైతుకి మంచి దిగుబడి వచ్చింది అని వీడియోలు పెడతారు అవి నమ్మకండి ఏదో ఒక రైతు బాగా కష్టపడి పండించిన మిరప చేను చూసుకొని ఆ రైతుతో కంపెనీ వారు ములాకత్ అయి మిరప పొలాన్ని వీడియో తీసి మా విత్తనాలు వేయడం వలన బాగా దిగుబడి వచ్చిందని యూట్యూబ్లో చూపిస్తారు. కాని రైతు పేరు, అడ్రస్ ఉండదు. ఊరు ఉండదు. కాని కంపెనీ పేరు చెప్పుకుంటారు.

గత రెండు మూడు సంవత్సరాల నుండి యూట్యూబ్ ఛానల్ ప్రచారం చేసి మిరప విత్తనాలు క్వింటాల్లో మిరప విత్తనాలు అమ్ముకున్నారు. రైతులు మీ తోటి రైతులు వేసిన పంటను పరిశీలించి విత్తనాలను ఎన్నుకొనండి, వీడియోలు చూసి ఎన్నుకొనవద్దు. మోసపోవద్దని, గత 3 సంవత్సరాలుగా మిరపలో వేరు కుళ్ళు, నారుకుల్లుడు వస్తుంది. ఈ కుళ్లడు భూమిలో ఉన్నా హాని చేసే సిలింద్రాల వలన వస్తుంది. మీరు వేసిన విత్తనాల వలన రాదు. కొన్ని కంపెనీల విత్తనాలు వేస్తే వారు కుళ్లడు రాదు. వేరు కుళ్లడు రాదు అని ప్రచారం చేసి వారి కంపెనీ విత్తనాలను అమ్ముకుంటారు. అటువంటి ప్రచారాలు నమ్మవద్దని, వేరు కుళ్లడు, నారు కుళ్లడు వస్తే పంట మార్పిడి చేసుకోవాలి. కాని విత్తన కంపెనీ మార్పిడి కాదని రైతులు తెలుసుకోవాలని సూచించి రైతులందరూ ఇట్టి జాగ్రత్తలు తీసుకొని విత్తనాలు కొనుగోలు చేయాలని తెలిపి ఎవరైనా గ్రామాల్లో లైసెన్స్ లేకుండా బిల్లులు లేకుండా విత్తనాలు అమ్మడానికి వస్తే వెంటనే సంబంధిత వ్యవసాయ అధికారులకు సమాచారం అందించి సహకరించాలని కోరారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం



*కారేపల్లి, మే 17,, ప్రభాతవార్త :*

కారేపల్లి మండల పరిధిలోని కారేపల్లి క్రాస్ రోడ్ కు చెందిన గుడ్ మార్నింగ్ గ్రూప్ సభ్యులు శుక్రవారం మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేశారు విశ్వనాథపల్లి గ్రామానికిచ చెందిన విసనపల్లి వెంకటేష్, సౌజన్య దంపతుల ఏడు నెలల చిన్నారి అన్యన్య ఆకస్మిక మృతి చెందిన విషయం తెలుసుకున్న గ్రూప్ సభ్యులు దహన సంస్కారాల నిమిత్తం కొంత ఆర్థిక సాయం అందజేశారు. అలాగే ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన చింత లక్ష్మి కుటుంబానికి కింట బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రూప్ సభ్యులు వడ్డే వెంకటయ్య, పుచ్చకాయల శ్రీనివాసరావు, చెప్పులపల్లి వెంకన్న, గుజ్జర్లపూడి రాకేష్, హైమద్ పాషా, బాబోజీ, పాముల సురేష్, హట్కర్ నెహ్రు, భద్రం, నరేష్, బట్టు మోహన్, గంగాధరిని ఉపేంద్ర చారి, నిమ్మల వెంకటేష్, మల్లెకంటి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షంతో చెరువులు కుంటల్లోకి చేరుకున్న వరద నీరు

## 6 గంటలకు పైగా వర్షంతో రైతుల్లో సంతోషం





*కారేపల్లి, మే 17,, ప్రభాతవార్త :*

సింగరేణి మండల వ్యాప్తంగా శుక్రవారం తెల్లవారుజామున కురిసిన భారి వర్షంతో మండలంలోని అనేక చెరువులు కుంటల్లో వరద నీరు చేరుకొని జలకళను సంతరించుకున్న గురువారం సాయంకాలం ప్రారంభమైన వర్షం సుమారు 6 గంటలకు పైగా కురవడంతో పల్లుపు ప్రాంతాలు జలమయం అయ్యాయి అనేక చెరువులు కుంటలను నీరు లేక బీటలు వారిన క్రమంలో అకాల వర్షంతో భారీ వరద నీరు రావడంతో తో ప్రజలు ఊరట చెందారు వేసవి తాపానికి అల్లాడిన ప్రజానికం ఈ వర్షం ఎంతో ప్రయోజనాన్ని చేకూర్చింది వేసవి కాలంలో గత పది రోజుల వ్యవధిలో మూడు భారీ వర్షాలు కుదవడంతో వేడెక్కిన ఉష్ణోగ్రతలు చల్లబడ్డాయి కాగా ఈ అకాల వర్షంతో మామిడి రైతులకు భారీ నష్టాన్ని చేకూర్చాయి ఇటీవల వచ్చిన గాలి దుమారం కాసిన మామిడి కాయలు నేలరాలి కాగా ఇటీవల కురిసిన వర్షాల కారణంగా రైతులు మెట్ట పంట సాగు చేసుకునేందుకు దుక్కులు దున్ని సిద్ధం చేసుకున్నారు ప్రస్తుతం వాతావరణ శాఖ అందించే సమాచారం ప్రకారం నైరుతి రుతుపవనాలు త్వరలోనే రానున్నాయని తెలుపుతున్న క్రమంలో ఖరీఫ్ సీజన్లో మెట్ట పంట సాగుకు రైతులు తెలుపుతున్నారు.

# కొనసాగుతున్న వేసవి ఉచిత శిక్షణా శిబిరం

కల్లూరు, మే 17, (ప్రభాతవార్త)

కల్లూరు మినీ స్టేడియంలో 16 సంవత్సరాలలోపు ఉన్న బాల బాలికలకు జిల్లా క్రీడల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మే 1వ తేదీ నుండి 31 వ తేదీ వరకు వేసవి శిక్షణ శిబిరం కొనసాగుతుందని, ఈ శిబిరంలో భాగంగా పాల్గొనే క్రీడాకారులు పాల్గొనవచ్చని దీనిలో శిక్షణ పొంది నైపుణ్యం కనబరిస్తే జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీలకు పంపటం జరుగుతుందని, ఇప్పటికే వాలీబాల్ అంశం నందు 22 మంది విద్యార్థులు బాల్ బ్యాడ్మింటన్ క్రీడ నందు 18 మంది క్రీడాకారులు, అథ్లెటిక్స్ అంశం నందు 20 మంది క్రీడాకారులు, కబడ్డీ నందు 24 మంది క్రీడాకారులు శిక్షణ పొందడం జరుగుతుందని పేర్కొన్నారు. ఆశక్తి కలవారు ఈ శిక్షణ శిబిరంలో పాల్గొని నైపుణ్యాన్ని పొందాలని వ్యాయామ



ఉపాధ్యాయులు ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు.

# తిమ్మరాయినిపహాడ్ గ్రామస్తుల సహకారం మరువలేనిది

### -ఘనంగా ముగిసిన గ్రామ శత వసంత వేడుకలు

### -వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దొంతి

చెన్నారావుపేట, మే 17, (ప్రభాతవార్త)

గత 40 సంవత్సరాల పాటు తనకు చేదోడు వాదోడుగా ఉంటూ రాజకీయ సహకారం అందిస్తున్న తిమ్మరాయినిపహాడ్ గ్రామస్తుల మేలును తాను ఎప్పటికి మరిచిపోనని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. గ్రామం ఆవిర్భవించి శత వసంతంలోకి అడుగిడిగిన సందర్భంగా గ్రామంలో పెద్ద ఎత్తున వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం పీఠాధిపతులచే సమిష్టి దివ్యబలిపూజ, ఫాదర్‌పునీత స్వరూపంతో గ్రామ పురవీధుల్లో ప్రదిక్షణ ఆశీర్వాద ప్రార్థన అనంతరం సాంస్కృతిక వేడుకలు నిర్వహించారు. ఈ ముగింపు వేడుకల్లో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే స్థానిక చర్చి ఫాదర్ యాగారెడ్డితో పాటు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పీఠాధిపతులను సన్మానించారు. అలాగే వారంతా ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందించి సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ



సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాడు గుంటూరు జిల్లా నుండి వచ్చిన కొన్ని కుటుంబాలు నేడు ఎంతో విస్తరించారన్నారు. ముఖ్యంగ వ్యవసాయ పాడిపశువులతో పాటు వివిధ దేశాల్లో మత బోధకులుగా, వివిధ రంగాల్లో ఉద్యోగ, ఉపాధి, పారిశ్రామిక రంగాల్లో రాణించారన్నారు. వీరి యొక్క ఐక్యత పలువురికి ఆదర్శమన్నారు. తాను కూడా గ్రామ అభివృద్ధికి కట్టుబడి ఉంటామన్నారు. రానున్న రోజుల్లో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసి ఆదర్శంతంగా తీర్చిదిద్దుతానన్నారు. అనంతరం క్రీడా పోటీల్లో ప్రతిభ చాటిన క్రీడాకారులకు బహుమతులు అందించారు.

**-స్వర్గీయ ఎన్‌టిఆర్ విగ్రహ ఆవిష్కరణ....**

గ్రామంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టి రామారావు విగ్రహాన్ని ఎమ్మెల్యే దొంతి ఆవిష్కరించారు. గ్రామానికి చెందిన కన్నెదార సుబ్బారావు జ్ఞాపకార్థం అతనికి అత్యంత ఇష్టమైన నేత ఎన్‌టి రామారావు కావడంతో వారి కుటుంబ సభ్యులు తన ఇంటి వద్దే విగ్రహాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఈ మేరకు వేడుకల్లో పాల్గొన్న దొంతి విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ, మండల, బ్లాక్ గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మానవ మనుగడ కోసం మొక్కలను పెంచాలి



దుగ్గొండి, మే 17, (ప్రభాతవార్త)

మానవ మనుగడ కోసం ప్రతి ఒక్కరు మొక్కలను నాటి పర్యావరణాన్ని రక్షించుకోవాలని ఎంపిడిఓ డాక్టర్ అరుంధతి అన్నారు. మండలంలోని చాపలబండ, రాజ్యతండ, అడవిరంగాపురం గ్రామాల్లో శుక్రవారం వన నర్సరీలను పరిశీలించారు. కాగా ఉపాధిహామీ కూలీలతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వన నర్సరీలలో మొక్కలను చావకుండా వన సేవకులు చూసుకోవాలన్నారు. రాభోయే వర్షాకాలంలో ప్రతి రైతుకు అన్ని రకాల మొక్కలను అందేవిధంగా చేయాలన్నారు. ఉపాధిహామి పథకం కూలీలు వలసలు నివారించి ఉపాధిహామి పథకంలో కూలీలుగా చేరాలన్నారు. జాబ్‌కార్డు లేని వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. పని ప్రదేశాల్లో మౌళిక వసతులు కల్పించేలా చేయాలన్నారు. అనంతరం కూలీలకు రోజు ఎంత పడుతుంది. వివరాలు అడిగి తెలుసుకున్నారు. మొక్కలు బాగా నాటితే వర్షాలు బాగా పడి చెరువులు సమృద్ధిగా నిండి రైతుల పంటలు పండుతాయన్నారు.

## గీతాకార్మిడికి నాయకుల పరామర్శ



చెన్నారావుపేట, మే 17, (ప్రభాతవార్త)

మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో బాధిత గీత కార్మికున్ని ఆ సంఘం నాయకులు శుక్రవారం పరామర్శించారు. గ్రామానికి చెందిన మండ అంజయ్యగౌడ్ ఇటీవలే తాడిచెట్టుపై నుండి జారిపడి గాయపడ్డారు. విషయం తెలుసుకున్న గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మండుల రమేష్ గ్రామానికి చేరుకొని బాధితున్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల వృత్తిని నమ్ముకొని జీవించే గీత కార్మికులకు ప్రభుత్వ ఆధరణ దొరకడం లేదన్నారు. ఎంతో మంది గీత కార్మికులు గాయపడటం, చనిపోవడం జరుగుతుందన్నారు. అలాంటి వారికి రావాల్సిన ఎక్స్‌గ్రేషియాను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలన్నారు.





సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్

## బిపి పరీక్షలు ఎప్పటికప్పుడు చేయించుకోవాలి



తల్లాడ, మే 17, (ప్రభాతవార్త)

ప్రజలందరూ తప్పనిసరిగా బిపి పరీక్షలు ఎప్పటికప్పుడు చేయించుకోవాలని వైద్యాధికారి డాక్టర్ రత్న మనోహర్ సూచించారు. ప్రపంచ రక్తపోటు నివారణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య విద్య కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ రక్తపోటు ఉన్న వారితో తలనొప్పి, వాంతులు, ఛాతీలో నొప్పిగా ఉండటం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఉండటం, కళ్ళు మసకబారడం, ఆందోళనగా ఉండటం, చెవుల్లో శబ్దం రావడం తదితర లక్షణాలుంటాయని, ఇలాంటి లక్షణాలు కలిగిన వారు వెంటనే స్థానిక వైద్యులను సంప్రదించాలని తెలిపారు. రక్తపోటుకి గురికాకుండా ప్రజలందరూ ఉప్పు, కారం తక్కువగా ఉన్న ఆహార పదార్థాలు, మసాలా దినుసులు, నిల్వ ఉన్న పచ్చడలు, ధూమపానం, మద్యపానం, ఎక్కువ నూనె ఉన్న ఆహార పదార్థాలు, బేకరి ఫుడ్స్, కూల్ డ్రింక్స్ తదితర వాటికి దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సిబ్బంది పెద్ద పుల్లయ్య, మేరమ్మ, వసంతకుమారి, భద్రమ్మ, కళావతి, కుమారి, రాజశ్రీ, అమృత రాజు, సంజయ్, కృష్ణ, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పాడి గేదె కళేబరం తొలగింపు



కల్లూరు, మే 17, (ప్రభాతవార్త)

కల్లూరు మండల పరిధిలోని చెన్నూరు - లింగాల గ్రామాల మధ్య గుర్తు తెలియని వాహనం ఢీకొని పాడి గేదె మృతిచెందగా, దీంతో రోడ్డుపైనే మూడు రోజుల పాటు ఉండటంతో అదే రహదారిపై పలు గ్రామాల వాహనదారులు, ప్రయాణీకులకు తరచూ అడ్డు రావడం, దుర్వాసన వస్తుండటంతో పత్రికల్లో ప్రచురితం కావడంతో ఆర్అండ్‌బి శాఖ అధికారులు స్పందించి శుక్రవారం పశు కళేబరాన్ని తొలగించారు. ఈ సందర్భంగా ప్రయాణీకులు, బాటసారులు ఆర్అండ్‌బి అధికారులకు ధన్యవాదాలు తెలిపారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కల్లూరు, మే 17, (ప్రభాతవార్త)



కల్లూరు విద్యుత్ ఉప కేంద్రం పరిధిలో ఉన్న గ్రామాలలో శనివారం ఉదయం గం. 8.00ల నుంచి మధ్యాహ్నం గం. 2 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని విద్యుత్‌శాఖ అధికారి గణేష్ తెలిపారు. కల్లూరు ఉప కేంద్రం పరిధిలోని 13 గ్రామాలలో ఉన్న 11 వేల మంది వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు. లైన్ క్లియరెన్స్‌లో భాగంగా విద్యుత్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు మరమ్మత్తులు చేసేందుకు అంతరాయం కలుగుతుందని, వినియోగదారులంతా గమనించి సహకరించాలని కల్లూరు విద్యుత్‌శాఖ అధికారి తెలిపారు.

## విత్తన చట్టం పై డీలర్లు అవగాహన అలవర్చుకోవాలి

### కామేపల్లి మండల వ్యవసాయ అధికారి తారా దేవి



**కామేపల్లి, మే 17 ప్రభాతవార్త :**

కామేపల్లి రైతు వేదికలో మండల స్థాయిలో విత్తనాలు, పురుగుమందులు, ఎరువుల డీలర్లతో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో విత్తన చట్టంను మండల వ్యవసాయ అధికారి బి.తారా దేవి వివరించారు.స్టాక్ రిజిస్టర్లు, బిల్ బుక్స్‌లు నిర్వహణ విధానం పై అవగాహన కల్పించారు.విత్తనాలు వచ్చిన వెంటనే ఆయా కంపెనీలకు సంబంధించిన సెంట్రల్ లైసెన్స్, జిఓటి రిపోర్ట్స్, సోర్స్ ఆఫ్ సీడ్స్ సర్టిఫికెట్స్, ఇన్వాయిసులను తీసుకున్న తర్వాతనే రైతులకు విత్తనాలను విక్రయించాలని కోరారు.విత్తనాలు, ఎరువులు,పురుగు మందులను నిబంధనలకు అనుగుణంగా విక్రయించాలని కోరారు.నిబంధనలు పాటించని వారిపై శాఖపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ఈ సమావేశంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారి బి.శ్రీకన్య, డీలర్లు కె.ఉపేందర్ రెడ్డి, కె.సురేష్, నల్లమోతు రవి, బి.బాలజీ, జీ.నాగేశ్వరరావు, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## మేనేజర్ రామస్వామిని సత్కరించిన మేకల మల్లిబాబు యాదవ్



**కామేపల్లి, మే 17 ప్రభాతవార్త:**

జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ నుండి కామేపల్లి మండలం తాళ్లగూడెం బ్రాంచ్ కు బదిలీపై వచ్చిన మేనేజర్ రామస్వామిని డిసిసిబి డైరెక్టర్ మేకలమల్లిబాబు యాదవ్ శుక్రవారం శాలువా కప్పి సత్కరించారు.పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.సొసైటీ కార్యదర్శి నుండి బ్యాంకు అభివృద్ధికి సేవలందిస్తూ తను కూడా మేనేజర్ స్థాయికి ఎదిగాడని అన్నారు.రామస్వామి ఈ బ్రాంచ్ లో కూడా రైతులకు, ప్రజలకు, వ్యాపారులకు బ్యాంక్ నుండి వివిధ రకాల రుణాలను అందిస్తూ బ్యాంక్ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.రామస్వామి యూనియన్ లీడర్‌గా పనిచేస్తూ ఉద్యోగస్తుల కు సేవ చేస్తున్నారని,ఉద్యోగంతో పాటు సేవా దృక్పథంతో పనిచేస్తున్న మంచి అధికారి అని ఆయన సేవలు స్థానిక బ్యాంకుకు ఎంతో అవసరమని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మేనేజర్ ఎం.రామస్వామి, సూపర్వైజర్ ఎండి ఆసిఫ్ అలీ, అసిస్టెంట్ మేనేజర్ కె.రామారావు,క్యాషియర్ తస్లీమ్, మెసెంజర్ నరసయ్య, శీలం పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## కందకాలలో వర్షపు నీరు నిలవడంతో భూగర్భ జలాలు అభివృద్ధి

### -కూలీలు ఎంచుకున్న రంగంలో శిక్షణ - ఉపాధి పనులు...కూలీల భాగస్వామ్యం బేష్ - అడిషనల్ డిఆర్‌డివో బి.శిరీష

**కామేపల్లి, మే 17 ప్రభాతవార్త:**



కామేపల్లి మండలంలోని జాస్తిపల్లి, ముచ్చర్ల గ్రామాలలో నిర్వహిస్తున్న ఉపాధి హామీ పథకం పనులను ఖమ్మం అడిషనల్ డిఆర్డిఓ బి.శిరీష్ శుక్రవారం ఆకస్మికంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీలతో ఆమె మాట్లాడుతూ పనికి వచ్చే కూలీలకు రోజుకి 300 రూపాయలు వచ్చే విధంగా పనిచేసుకోవాలని సూచించారు.అదే విధంగా పని చేసే ప్రదేశంలో కూలీలతో సౌకర్యాలు ఎలా ఉన్నాయని అడిగి తెలుసుకుని సంతృప్తిని వ్యక్తం చేశారు.కూలీలకు పనికి తగిన వేతనం వస్తుందా అని ప్రశ్నించగా కచ్చితంగా మేము చేసిన పనికి మాకు వేతనాలు అందుతున్నాయని కూలీలు ఆమెకు తెలియజేశారు.ఉపాధి హామీ పని వలన మేము మా గ్రామాలలో ఉంటూ వలసలు పోకుండా విజయవాడ, హైదరాబాదు పనుల కొరకు పోకుండా మాకు ఎంతో ఉపయోగకరంగా ఉందని తెలియజేశారు.ముచ్చర్ల పంచాయతీలో జరుగుతున్న ఖండిత కందకాలు పనిని పరిశీలించి ఈ కంధకాలలో వర్షపు నీరు నిలబడి భూగర్భ జలాలు అభివృద్ధి చెందుతాయని కూలీలకు వివరించడం జరిగింది.వంద రోజులు పూర్తి చేసుకున్న కూలీ కుటుంబాలకు అర్హతలను బట్టి ఉన్నతి ద్వారా కూలీలు ఎంచుకున్న రంగంలో ట్రైనింగ్ ఇచ్చి వాళ్ళుకు స్వయం ఉపాధి కల్పించబడుతుందని వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏపీవో ఏ.శ్రీరాణి, ఈసీ డి.వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శులు రవి, రమేష్, టెక్నికల్ అసిస్టెంట్లు భాస్కర్, డేవిడ్ రాజ్, బావ్ సింగ్, ఫీల్డ్ అసిస్టెంట్లు బి.రాంబాబు, మంజుల, మెట్లు వీరన్న, నవీన్ తదితరులు పాల్గొన్నారు.





## ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్న ను గెలిపించండి

**కామేపల్లి, మే 17 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం పాత లింగాల గ్రామంలో ఇల్లందు శాసన సభ్యులు కోరం కనకయ్య, టిపిసిసి జనరల్ సెక్రెటరీ రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి సమక్షంలో గరిడేపల్లి మాజీ సర్పంచ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు బోడ రాంజీ నాయక్ శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు.కండువ కప్పి పార్టీలోకి వారు ఆహ్వానించారు.ఈ సం దర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలోకి అనేక మంది పార్టీ పట్ల ఆకర్షితులై చేరుతున్నారని, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అనేక సంక్షేమ పథకాలు,ఇచ్చిన వాగ్ధానం ప్రకారం గ్యారెంటీ స్కీములను అమలు చేస్తున్నారని అన్నారు.ఈ నెల 27న జరుగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కలిగిన పట్టభద్రులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.నిరుద్యోగుల సమస్యలను ప్రభుత్వంతో కొట్లాడి పరిష్కరిస్తారని, గ్రాడ్యుయేట్స్ కు న్యాయం జరగాలంటే తీన్మార్ మల్లన్న ను గెలిపించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎస్కె ఫత్తే మహమ్మద్, మండల ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు నల్లమోతు లక్ష్మయ్య, మండల మహిళా అ



ధ్యక్షురాలు ధరావత్ అనురాధ, నాయకులు చామంతుల విశ్వనాథం, నల్లమోతు వెంకట నరసయ్య, బోడ రాజేష్, మాజీ సర్పంచ్ ధరావత్ రాంజీ, గ్రామ శాఖ అధ్యక్షులు గుగులోతు గోపి, బట్టు నాను,దొడ్ల వేణు, బత్తుల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.




నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం

## ఎరువులను ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలి :ఏడిఏ



**నేలకొండపల్లి, మే 17 ప్రభాతవార్త:**

ఎరువులను ఎమ్మార్పీ ధరలకే రైతులకు విక్రయించాలని కూసుమంచి ఏడిఏ ఎస్.విజయచంద్ర వెల్లడించారు. శుక్రవారం పిఏసిఎస్ రాజారామ్‌పేట, పిఏసిఎస్ మంగాపురంతండ, పిఏసిఎస్ బోదులబండ, మంగాపురంతండ లోని శ్రీరామ ఫెర్టిలైజర్స్,ఫెస్టిసైడ్స్ దుకాణం, నేలకొండపల్లిలోని మనగ్రోమోర్ ఎరువుల దుకాణం లను కూసుమంచి ఏడిఏ ఎస్.విజయచంద్ర, నేలకొండపల్లి మండల వ్యవసాయ అధికారిణి డి.అరుణకుమారి తనిఖీలుచేసారు. ఇన్వెంటరి వెరిఫికేషన్స్ సిస్టమ్ యాప్ ద్వారా ఎరువుల నిల్వలను వారు తనిఖీ చేసారు. ఈ సందర్భంగా కూసుమంచి ఏడిఏ ఎస్.విజయచంద్ర మాట్లాడుతూ ఎరువులను రైతులకు అందుబాటులో ఉంచాలని చెప్పారు. ఎరువులు కొనుగోలు చేసిన రైతులకు తప్పని సరిగా బిల్లులు ఇవ్వాలని ఆయన అన్నారు. స్టాక్ రిజిష్టర్స్, బిల్లు పుస్తకాలు సక్రమంగా నిర్వహించాలని ఆయన చెప్పారు. సబ్సిడీ పై జీలుగలు, జనుములు, పిఏసిఎస్ బోదులబండ, పిఏసిఎస్ మండ్రాజుపల్లి, పిఏసిఎస్ నేలకొండపల్లి, పిఏసిఎస్ రాజారామ్‌పేట, మంగాపురంతండ, పిఏసిఎస్ పైనంపల్లి, పిఏసిఎస్ చెన్నారం సొసైటీలలో విత్తనాలు రైతులకు అందుబాటులో ఉన్నాయని ఆయన చెప్పారు. ముందుగా మొలకశాతం కొరకు విత్తనాలను ఖమ్మం లోని విత్తన పరీక్షా కేంద్రంకు పంపి రిజల్టు వచ్చిన తర్వాత రైతులకు ఇస్తారు. జీలుగలు 30కేజీల బస్తా ధర సబ్సిడీ పోను రూ.1116లు, జనుములు 40కేజీల బస్తా ధర సబ్సిడీ పోను రూ. 1448లు చొప్పున విక్రయిస్తున్నారని ఆయన చెప్పారు. ఈ సబ్సిడీ విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

## వెంకటరత్నంకు ఉస్మానియా డాక్టరేట్ లభ్యం

**నేలకొండపల్లి, మే 17 ప్రభాతవార్త:**



చెన్నారం గ్రామంకు చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ బట్టపోతుల వెంకటరత్నం ఉస్మానియా యూనివర్శిటి నుంచి డాక్టరేట్ లభించింది. సికింద్రాబాద్ అల్వాల్ లోని లయోలా అకాడమీ డిగ్రీ, పిజి కళాశాల నందు బట్టపోతుల వెంకటరత్నం అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా చేస్తున్నారు. పిహెచ్‌డి కోసం 'అగ్రికల్చర్ డేటా నుండి తెగుళ్ళను వర్గీకరించడానికి డీప్ లెర్నింగ్ టెక్నిక్ స్' అనే శీర్షికతో బట్టపోతుల వెంకటరత్నం ఉస్మానియా యూనివర్శిటీకి సమర్పించిన గ్రంధానికి డాక్టరేట్ లభ్యమైంది. హైదరాబాద్ సిబిఐటి అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ డి.లక్ష్మిశ్రీనివాసరెడ్డి పర్యవేక్షణలో వెంకటరత్నం ఈ పరిశోధనాత్మక గ్రంధాన్ని సమర్పించి డాక్టరేట్ సాధించారు. చెన్నారం గ్రామంకు చెందిన నిరుపేద దంపతులు ఫ్రాన్సిస్, రామలక్ష్మి దంపతుల కుమారుడైన బట్టపోతుల వెంకటరత్నం గతంలో రాజేశ్వరపురం జెడ్పీఎస్ఎస్ హైస్కూల్ నందు పదవ తరగతి చదివారు. అలాగే, నేలకొండపల్లి లోని గౌతమీ జూనియర్ కళాశాల నందు ఇంటర్మీడియేట్, కోదాడ ఎంఆర్ఆర్ కళాశాల నందు డిగ్రీ, ఖమ్మం కవిత మెమోరియల్ పిజి కళాశాల నందు పిజి (ఎంసిఏ) పూర్తి చేసారు. డాక్టరేట్ సాధించిన బట్టపోతుల వెంకటరత్నంను చెన్నారం గ్రామంకు చెందిన పలువురు గ్రామస్తులు, పెద్దలు, స్నేహితులు ప్రత్యేకంగా అభినందించారు.

# ఎమ్మెల్సీ ఓటర్ స్లిప్పుల పంపిణీ వందశాతం చేపట్టాలి

**అధికారులకు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ వి.పి.గౌతమ్ ఆదేశాలు**



ఖమ్మం, మే17, ప్రభాతవార్త: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలకు సంబంధించి ఓటర్ స్లిప్పుల పంపిణీ వందశాతం చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ వి.పి.గౌతమ్ అన్నారు. శుక్రవారం నూతన కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి ఆర్డీవోలు, తహశీల్దార్లతో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల నిర్వహణ, ధరణి పెండింగ్ దరఖాస్తులపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటర్‌కు తమ ఓటు ఏ పోలింగ్ కేంద్రంలో వుందో తెలియాల్సిన అవసరం ఉందని, ఈ దృష్ట్యా ఓటర్ స్లిప్పుల పంపిణీ నమోదైన ప్రతి ఓటరుకు అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఓటర్ స్లిప్పుల పంపిణీ సంబంధిత బిఎల్‌ఓ ద్వారా చేపట్టాలని, ప్రతి రోజు సాయంత్రం 6గంటలకు పంపిణీ పురోగతిపై నివేదిక సమర్పించాలని అన్నారు. ఎమ్మెల్సీ ఉప ఎన్నికలకు బ్యాలెట్ బాక్సులు సిద్ధం చేయాలని, ఏవేని చిన్న చిన్న మరమ్మత్తులు ఉంటే వెంటనే పూర్తి చేయాలని తెలిపారు. ఎన్నికల సిబ్బందికి ఎస్ఆర్అండ్‌బిజిఎన్ఆర్ డిగ్రీ కళాశాలలో మొదటి విడత శిక్షణ ఈనెల 20న, రెండో విడత శిక్షణ ఈనెల26న చేపట్టబడునని ఆయన అన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రం ఎస్ఆర్అండ్‌బిజిఎన్ఆర్ డిగ్రీ కళాశాల గ్రౌండ్‌లో ఏర్పాట్లు చేయాలన్నారు. ఈనెల 26న డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుండి పోలింగ్ సామాగ్రి తీసుకొని, సంబంధిత పోలింగ్ కేంద్రానికి వెళ్లి అక్కడే బస చేయాలన్నారు. రిసెప్షన్ కేంద్రం నల్గొండలోని నాగార్జున కళాశాలలో ఉంటుందని, ఈనెల 27న పోలింగ్ పిమ్మట నేరుగా రిసెప్షన్ కేంద్రానికి పోలీస్ ఎస్కార్ట్‌తో వెళ్లాలని ఆయన తెలిపారు. ఎన్నికల నిర్వహణకు 15రూట్లు, ప్రతి రూటుకు రూట్ ఆఫీసర్‌ని నియమించామన్నారు. తహశీల్దార్లు సెక్టార్ అధికారులుగా నయాబ్ తహశీల్దార్లు ఫ్లయింగ్ స్క్వాడ్‌గా ఆర్‌ఐలు ప్రత్యేక వీడియో టీమ్‌లుగా నియమించినట్లు శుక్రవారం నుండే తమ విధుల నిర్వహణ చేపట్టాలని ఆయన తెలిపారు. ప్రత్యేక విడియో టీమ్‌కు వీడియోగ్రాఫర్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. అదనపు కలెక్టర్, ఆర్డీవోలు సహాయ రిటర్నింగ్ అధికారులుగా వ్యవహరిస్తారని ఆయన అన్నారు. ఓటింగ్ విధానంపై ఓటర్లకు అవగాహన కలిగేలా విస్తృత ప్రచారం చేపట్టాలని, ఓటింగ్ విధానం చేయదగినవి, చేయకూడని పనులపై ఫ్లెక్సీ రూపొందించి పోలింగ్ కేంద్రాల వద్ద ప్రదర్శించాలన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ప్రదర్శించాలన్నారు. పోలింగ్ కేంద్రంలోకి మొబైల్ ఫోన్ అనుమతించవద్దని ఆయన అన్నారు. ఇండిలిబుల్ ఇంక్ ఎడమచేతి మధ్య వ్రేలుకు పెట్టాలన్నారు. ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంలో వేగం పెంచాలన్నారు. ప్రతి రోజు తహశీల్దార్ కనీసం 20 ఫైళ్ల సమర్పించాలన్నారు. రిజిస్ట్రేషన్‌లలో పెండింగ్ స్లాట్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్, ఆర్డీఓ ఎం రాజేశ్వరి, ఎడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ శ్రీలత, కలెక్టరేట్ ఏవో అరుణ, సూపరింటెండెంట్లు మదన్‌గోపాల్, అనురాధబాయి, రాంబాబు, సత్యనారాయణ, ఓఎస్డీ నాగేశ్వరరావు అధికారులు పాల్గొన్నారు.



## స్వర్ణకవచాలు ధరించి దర్శనమిచ్చిన రామయ్య

భద్రాచలం కల్చరల్,ప్రభాతవార్త: భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో రామయ్యకి నిత్య కళ్యాణం అత్యంత వైభవంగా జరిగింది. శుక్రవారం సందర్భంగా శ్రీ సీతారామచంద్ర స్వామి వారికి స్వర్ణకవచాలతో అలంకరణ చేశారు. అనంతరం కళ్యాణ క్రతువుని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు సుప్రభాతం పలికి ఆరాధించారు. వైదిక పెద్దలు చేసిన ప్రవచనం అనుగుణంగా కళ్యాణం వేడుకను నిర్వహించారు. మంగళ వాయిద్యాలు మార్మోగుతుండగా మాంగల్య ధారణ నిర్వహించి తలంబ్రాలు వేడుక చేశారు.

## నిధులు సకాలంలో చెల్లించే విధంగా చర్యలు

**-ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్‌జైన్**

భద్రాచలం, ప్రభాతవార్త :



గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాల, వసతి గృహాలకు జీసీసీ ద్వారా సరఫరా అవుతున్న డైట్ సామాన్లు, కాస్మోటిక్ సంబంధిన నిధులు సకాలంలో చెల్లించే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్‌జైన్ అన్నారు. శుక్రవారం తన ఛాంబర్‌లో భద్రాద్రికొత్తగూడెం జిల్లాలోని జీసీసీ మేనేజర్లతో, ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలకు సరఫరా అవుతున్న నిత్యావసర సరుకులు, కాస్మోటిక్ సంబంధించిన వస్తువులపై దానికి సంబంధించిన నిధుల గురించి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. గిరిజన విద్యార్థిని, విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ కొరకు జీసీసీ ద్వారా సరఫరా అయ్యే అన్ని వస్తువులకు సంబంధిత ఏటీడీవోల ద్వారా సొసైటీల పర్యవేక్షణలో చేరవేయడం జరిగిందని, వారి ద్వారానే వాటికి సంబంధించిన బిల్లులన్నీ జీసీసీకు చెల్లించడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం జీసీసీకు పాఠశాలకు సంబంధించిన బకాయిలు ఏమీ లేవని, కానీ ఆదివాసీ గిరిజన మహిళలు ఎంఎస్ఎం ఈ యూనిట్ ద్వారా తయారు చేసే షాంపూలు, సబ్బులు సంబంధించిన నిధులు భద్రాచలం జీసీసీ ద్వారా పెండింగ్‌లో ఉన్నందున వెంటనే వాటికి సంబంధించిన పైకాన్ని యూనిట్ మహిళలకు అందించాలని డీఎంజీసీసీకు ఆదేశించారు. ఇక ముందు ఎంఎస్ఎం ఈ యూనిట్ మహిళలు తయారు చేసే వస్తువులకు సంబంధించి బిల్లులు ఏవీ పెండింగ్‌లో ఉంచకుండా వారికి సకాలంలో డబ్బులు అందించాలని ఆయన అన్నారు. అనంతరం గిరిజన గ్రామాలలోని ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలకు గిరిజన విద్యార్థుల సంక్షేమం కొరకు నవ లిమిటెడ్ సంస్థ ద్వారా డ్యూయల్ డెస్క్ బల్లలు, డైనింగ్ హాల్, కంప్యూటర్‌ల సరఫరా చేయడానికి ముందుకు వచ్చినందున ఆ సంస్థ వారిని అభినందిస్తూ సర్పారం, రొంపేడ్, ఉంజుపల్లి, పాల్వంచ, బూర్గంపహాడ్‌లలో నడుస్తున్న ఆశ్రమ పాఠశాలలకు అందించాలని ఆ సంస్థ ఛీఫ్ మేనేజర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్‌రాజ్, డీఎం జీసీసీ విజయ్‌కుమార్, ఏడి అగ్రికల్చర్ భాస్కరన్, నవ సంస్థ ఛీఫ్ మేనేజర్ పేడ కృష్ణ, ఏటీడీవోలు నరసింహారావు, చంద్రమోహన్, జీసీసీ మేనేజర్‌లు తదితరులు పాల్గొన్నారు.

## కనుబుద్ది దేవాకు ముఖ్యమంత్రి ప్రశంస

**-సమర్థవంత బాధ్యతలపై మెచ్చుకోలు**

**-ఇదే స్ఫూర్తితో కొనసాగాలన్న సీఎం రేవంత్**

దుమ్ముగూడెం ప్రభాతవార్త:



ఇటీవల జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలను విస్తృతపరిచి, సోషల్ మీడియా ద్వారా ప్రజలకు చేర్చిన వి ష య ం ల ో దుమ్ముగూడెం మండలం కే.లక్ష్మీపురం గ్రామానికి చెందిన కనుబుద్ది దేవాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేరుగా ప్రశంసించారు. గతంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్‌గా సమర్థవంతంగా పనిచేసి, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం కోసం తనవంతు కృషి చేసినందుకుగాను రాష్ట్ర సోషల్ మీడియా ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా దేవాను అభినందించారు. దుమ్ముగూడెం మండలానికి చెందిన దేవా ఆది నుంచి కాంగ్రెస్ పార్టీ వీరాభిమానిగా ఉంటూ పార్టీ కార్యక్రమాలను సోషల్ మీడియాలోవిస్తృతంగా ప్రచారం చేయడం, ఎన్నికలలో శక్తి వంచన లేకుండా పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం విశేషంగా పనిచేయడాన్ని రాష్ట్ర పార్టీ గుర్తించింది. ఈ మేరకు జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేవాను అభినందించడం విశేషం. కాగా కనుబుద్ది దేవా రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందడం పట్ల దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వీరమాచనేని వినీల్, మండల కమిటీతోపాటు మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షులు పూఫోట సూరిబాబు ఒక ప్రకటన ద్వారా ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి దేవా మరింత కృషి చేయాలని వారు కోరారు.

# పకడ్బందీగా మూడంచల భద్రత



## స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద తనిఖీలు లెక్కింపు పూర్తయ్యే వరకు అప్రమత్తత

**పోలీస్ కమిషనర్ సునీల్ దత్**



క్రైం ఖమ్మం, మే 17, ప్రభాతవార్త: ఖమ్మం పార్లమెంట్ స్థానానికి జరిగిన ఎన్నికల పోలింగ్ అనంతరం స్ట్రాంగ్ రూమ్‌లను తరలించిన బ్యాలెట్ బాక్సులకు పకడ్బందీగా మూడెంచల భద్రతను ఏర్పాటు చేశామని పోలీస్ కమిషనర్ సునీల్‌దత్ తెలిపారు. శుక్రవారం ఈవిఎం యంత్రాలను భద్రపర్చిన చైతన్య ఇంజనీరింగ్ కళాశాల ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ లెక్కింపు పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సిసి కెమెరాల పర్యవేక్షణలో పటిష్టమైన రక్షణ ఏర్పాటు చేశామని ఈవిఎంలు భద్రపర్చిన స్ట్రాంగ్ రూమ్‌లు నలువైపులా నిఘా ఉంటుందన్నారు. జిల్లా ఆర్మ్డ్ కేంద్ర పోలీస్ బలగాలు సివిల్ పోలీసులతో నిత్యం పర్యవేక్షణ ఉంటుందని స్పష్టం చేశారు. ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా రాత్రింబవళ్లు పహారా ఏర్పాటు చేశామన్నారు. పోలీస్ అధికారులు తరుచూ ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తూ సిబ్బందిని నిరంతరం అప్రమత్తం చేయాలని ఆదేశించారు. జూన్ 4వ తేదిన జరిగే పోలింగ్ లెక్కింపు ప్రక్రియ పురస్కరించుకొని ఈవిఎంలు భద్రపర్చి ఇంజనీరింగ్ భవనంలో ఎలాంటి అనుమతులు ప్రవేశాలు లేకుండా నిషేధించామని స్పష్టం చేశారు. లెక్కింపు ప్రక్రియ నాటికి ప్రశాంతంగా పూర్తిచేయడానికి అన్ని విధాల ఏర్పాట్లు చేస్తున్నామని ఈ మేరకు జిల్లా ఎన్నికల అధికారి సూచన పురస్కరించుకొని ప్రతినిత్యం పర్యవేక్షణ పరిశీలన తనిఖీలు ఉంటాయని పేర్కొన్నారు. స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద మూడెంచల భద్రతను పరిశీలించిన కమిషనర్ అక్కడ బందోబస్తులో ఉన్న వారికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ మౌనిక, ఏసిపి తిరుపతిరెడ్డి, సిఐ రాజిరెడ్డి పాల్గొన్నారు.